పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా

# అన్నా క్యాంటీన్ ప్రారంభానికి ఏర్పాట్లు

**గాజువాక: పెన్ పవర్, ఆగస్టు 10**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక ఎమ్మెల్యే , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పల్లా శ్రీనువాసరావు ఆదేశాలు మేరకు గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీను చొరవతో 73 వార్డు పరిధి త్వరలో ప్రారంభం కాబోతున్న అన్న క్యాంటీన్ వద్ద అడ్డుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగించే పనులను వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు వియ్యపు నరేష్ ,లక్కోజు దేవి దగ్గరుండి పర్యవేక్షించారు.



# తల్లి బిడ్డ మృతిపై సమగ్ర విచారణ!

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జమాల్ భాష

**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,ఆగస్టు10**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం రింతాడ గ్రామపంచాయతీ పరిధిలోని గిరిజన గర్భిణీ స్త్రీ సకాలంలో వైద్యం అందక తల్లి బిడ్డ మృతి చెందిన విషయంపై వివిధ పత్రికల్లో వచ్చిన వార్తల నేపథ్యంలో సమగ్ర విచారణ జరుపుతున్నామని అల్లూరి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఉన్నతాధికారి డాక్టర్ జమాల్ బాషా తెలిపారు.ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు గర్భిణీ స్త్రీకి ప్రభుత్వ పరంగా వైద్యపరంగా చేపట్టాల్సిన అన్ని చికిత్సలను సకాలంలో నిర్వహించడం జరిగిందని అయితే ఈ నెల 8న కడుపులో నొప్పి రావడంతో చింతపల్లి ప్రాంతీయ ఆరోగ్య కేంద్రానికి తరలించడం జరిగిందని అక్కడే డాక్టర్లు పరిశీలించి ఈమెను నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేయడం, అక్కడ తల్లి గర్భంలో బిడ్డ మృతి చెందడం దాంతో అక్కడ వైద్యులు తల్లి నుండి బిడ్డను ప్రసవం అయ్యే విధంగా చూడడం జరిగిందని అయితే అన్ని సక్రమంగా జరిగిన



అనుకొని పరిస్థితుల్లో బాలింతకు బ్రీడింగ్ కావడంతో విశాఖ కేజీకి తరలించి వైద్య చికిత్సలు అందించే లోగా ఆమె మృతి చెందిందని అయితే ఈ సంఘటనపై ఏమైనా వైద్య అధికారులు గానీ వైద్య సిబ్బంది గానీ లోపం ఉందా వారి నిర్లక్ష్యం వలెనే ఈ తల్లి బిడ్డ మృతి చెందారా అనే అనేక అంశాలపై సమగ్ర దర్యాప్తు జరిపి అల్లూరి జిల్లా కలెక్టర్కు నివేదిక అందించడం జరుగుతుందని కలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# పనోరమ హిల్స్‌లో చోరీ


## క్రైమ్ డీ.సీ.పీ, ఏ.డీ.సీ.పీ, ఏ.సీ.పీ లతో కలిసి వెళ్లి స్వయంగా పరిశీలించిన సి.పి

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 10**

పనోరమ హిల్స్ లో ఒక ఇంటిలో చోరి జరిగినదని తెలుసుకున్న నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, శనివారం తక్షణం సదరు నేరం జరిగిన ప్రాంతానికి నగర క్రైమ్ విభాగ అధికారులతో వెళ్ళి, దొంగతనం జరిగిన విధానం క్షుణ్ణంగా పరిశీలించడం జరిగినది మధురవాడ, పనోరమ హిల్స్ లో నివసిస్తున్న ఒక కుటుంబం, ఊరు వెళ్ళడం తో జరిగిన ఈ చోరీ నందు బంగారం, నగదు పోవడం గుర్తించ డం జరిగినది , సంఘటన ప్రాంతాన్ని క్రైమ్ డీ.సీ.పీ, ఏ.డీ.సీ.పీ, ఏసీపీ లతో కలిసి వెళ్లి స్వయంగా పరిశీలించిన సి.పి చోరీ జరిగిన తీరును, చుట్టుప్రక్కల ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు, చోరీ చేసిన వ్యక్తుల ను గుర్తించి తక్షణం అరెస్టు చేయాలనీ ఆదేశించారు, క్రైం ఉన్నతాధికారులు నిర్ణీత వ్యవధిలో చోరీ నిందితులను పట్టుకుంటామని తెలిపారు. చోరీ జరిగిన చుట్టుప్రక్కల వారితో మాట్లాడి ఇకపై ప్రాంతాల్లో యెటువంటి దొంగతనాలు జరుగకుం డా నిరోధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు, అందులో సీ.సీ.టీవీ కెమెరాలు ఏర్పాటు, మరియు ఫుటేజ్ 30 రోజుల వరకూ భద్రముగా ఉంచుట.పరిసర ప్రాంతాలలో దట్టమైన పొదలు పూర్తిగా తొలగించి. ప్రాంత మంతా విజిబుల్ గా కనిపించేలా చేయడం. ఆయా ప్రాంతాలలో లైటింగ్ మరింత పెంచేలా సెక్యూరిటీ 24/7 ఉండేలా,దూరప్రాంతాలకు వెళ్ళేటప్పుడు ఇంటి భద్రత కోసం పోలీసు శాఖ కల్పిస్తున్న భద్రతా ఏర్పాటూ అయిన (లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) వినియోగం.నైట్ బీట్ లను ఆయా ప్రాంతాలలో పెంచడం. పై ఆరు భద్రతా ప్రమాణాలను తగు కార్యాచరణ తో నిర్ణీత సమయం లో అమలులోనికి తీసుకు రావాలని, (లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) వినియోగం పై మరిన్ని అవగాహన కార్యక్రమా లు చేపట్టాలని, అలాగే చోరీ చేసిన నిందితుల ను తక్షణం గుర్తించాలని అధికారుల కు సి.పి స్పష్టమైన ఆదేశాలను సంఘటన చోటు చేసుకున్న ప్రాంతములోనే ఇవ్వడం జరిగినది.







# మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు చెల్లించండి



**బోనంగి చిన్నయ్య పడాల్ డిమాండ్**

**చింతపల్లి ఆగస్టు 10 పెన్ పవర్**

మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి పడ్డ నాలుగు నెలల 15 రోజుల వేతనం చెల్లించకుంటే చలో కలెక్టరేట్ నిర్వహిస్తామని సిఐటియు అల్లూరి జిల్లా అధ్యక్షులు బోనంగి చిన్నయ్య పడాల్ అధికారులకు, ప్రభుత్వానికి హెచ్చరించారు. శనివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో యూనియన్ జిల్లా కార్యదర్శి పసుపులేటి లక్ష్మి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మధ్యాహ్నం భోజన కార్మికులు ప్రతి మండలంలో 300 నుంచి 400 మంది వరకు ఉంటార న్నారు.జిల్లాలో ఐదు వేల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. కార్మికులకు ఇచ్చేదే నెలకు రూ.3 వేలు. ఆ వేతనం కూడా నెలలు తరబడి ఇవ్వకుంటే కుటుంబాలు ఎలా బతుకుతారని ఆయన ప్రశ్నించారు. నాలుగు నెలల 15 రోజులు వేతనాలు ఇవ్వకుంటే అందరూ సెలవు పెట్టి చలో కలెక్టరేట్ కు వస్తారని హెచ్చరించారు. పిల్లలు తక్కువగా ఉన్నారన్న ఉద్దేశంతో గొందిపాకల పంచాయితీ అదే గ్రామంలో ఏడాది నుంచి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలు మానసను అక్కడ ప్రధానోపాధ్యాయుడు తొలగించడం జరిగిందన్నారు.పిల్లలు తక్కువగా ఉన్నారని అక్కడ ప్రధానోపాధ్యాయుడిని తీసేస్తారా? అని ఆయన ప్రశ్నించారు. తిరిగి కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కె పద్మ,తండా సింహాచలం,మొట్టడం శకుంతల, చంద్రకళ,వనగల దీనకుమారి,రాజేశ్వరి, చిన్నమ్మి తదితరులు పాల్గొన్నారు.

# ముంచంగిపుట్టులో యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక ఆవిష్కరణ

## -సంఘం స్థాపించిన అమరజీవుల త్యాగాలను స్మరిస్తూ భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధం

## -యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సమ్మరెడ్డి రాజు




**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఆగస్టు 10**

యుటిఎఫ్ 50 సంవత్సరాల ఉద్యమ ప్రాస్తానని, సంఘం స్థాపించిన అమరజీవుల త్యాగలను స్మరిస్తూ భవిష్యత్తు పోరాటాలకు సంసిద్ధమవుతామని యూటీఎఫ్ మండల అధ్యక్షుడు సమరెడ్డి రాజు అన్నారు. శనివారం ముంచంగిపుట్టు యుటిఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ స్వర్ణోత్సవ పతాక ఆవిష్కరణ కార్యక్రమన్నీ నిర్వహించారు. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు యుటిఎఫ్ మండల అధ్యక్షుడు సమరెడ్డి రాజు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మెయిన్ రోడ్డు వద్ద యుటిఎఫ్ పతాకావిష్కరణ చేసారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల సీనియర్ ఉపాధ్యాయులు కే. సూర్యనారాయణ, ఓ చిన్నయ్య లు యుటిఎఫ్ జెండాని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పతాక గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి మొాశ్యా ధర్మారావు సంఘంగా యుటిఎఫ్ ఏర్పడిం దన్నారు. అమరజీవి చెన్నుపాటి ఆశయాల బాటలో పయనిస్తూ నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 23 జిల్లాల్లో విస్తరించిందని, నేటి నూతన ఆంధ్రప్రదేశ్ లోని 26 జిల్లాల్లో విస్తరించి రాష్ట్రంలోనే ఏకైక అతిపెద్ద సంఘంగా ఏర్పడిందన్నారు. యుటిఎఎఫ్ సంఘం 1974 ఆవిర్భావంచి నేటికీ 50 సంవత్సరాల కాలంలో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాటలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10న ఆవిర్భవించిందని, 2024 ఆగస్టు 10 నాటికి 5 దశాబ్దాలు పూర్తిచే సుకుని స్వర్ణోత్సవానికి సంసిద్ధమ వుతున్నదన్నారు. ప్రాంతాలు మేనేజ్మెంట్ల వారీగా ఉపాధ్యాయ ఉద్యమం కొట్టుమిట్టాడుతున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అన్ని మేనేజ్మెంట్ ల అన్ని కేడర్ల ఉపాధ్యాయులను సమైక్యపరిచే వేదికగా ఉపాధ్యాయ ఉద్యమ సాగిస్తున్నామన్నారు. పోరాటాల ద్వారానే ఉపాధ్యాయుల అనేకమైన సమస్యలు ప్రభుత్వ పరిష్కరించిందని వారు గుర్తు చేశారు. అలాగే ఈ స్వర్ణోత్సవ సభల్లో విద్యారంగ ఉపాధ్యాయ సమస్యలపై చర్చించి ప్రభుత్వానికి విన్నవిద్దాం. అందుకై యుటిఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు విద్యారంగ శ్రేయోభిలాషులు ఈ స్వర్ణోత్సవాల్లో పాల్గొనేందుకు సంసిద్ధులు కావాలి అన్నారు. ముంచింగిపుట్ మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించబడిన ఈ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ముంచంగిపుట్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సమరెడ్డి రాజు సీసా గోపి సహ అధ్యక్షులు సిహెచ్. త్రినాథం జిల్లా కౌన్సిలర్స్ ఆర్. పుండరీ ఏ.ధనుపతి మండల కార్యవర్గ సభ్యులు ఎల్ .దాసు పి. గోవింద్ కే దాసయ్య కే తిరుపతిరావు సిహెచ్ రఘుమణి ఎం గణేష్ పద్మసేన్ జీవన్ తదితరులు పాల్గొన్నారు.



# నెల రోజులుగా అంధకారంలో 9 గిరిజన గ్రామాలు...!



**కొయ్యూరు పెన్ పవర్ ఆగస్టు 10**

మండలంలోని అతి మారుమూల మఠం భీమవరం పంచాయతీ, పరిధిలోని 9 గ్రామాలు సుమారు నెలరోజులుగా విద్యుత్ సరఫరాకు నోచుకోక అంధకారంలో ఉన్నాయి. మటన్ భీమవరం పంచాయతీ పరిధిలోని కాకులమామిడి, మడి కోట, జాలిగేడ్డ, గాడి మామిడి ,పుట్టకోట, పి ఎల్ కొత్తూరు, బొబ్బిలి కొండ, బుగ్గిరాయి, మానికోట, గ్రామాలకు నెల రోజులుగా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అయితే ఏ ఒక్క సిబ్బంది వచ్చి పునరుద్ధించకపోవడంతో తామంతా నెల రోజులుగా అంధకారంలోనే మగ్గుతున్నామని గిరిజనులు తెలిపారు. గతంలో డి ఆర్ డిపోల ద్వారా కిరోసిన్ సరఫరా ఉండటంతో కిరోసిన్ దీపాలు వెలిగించుకునే వారమని, అయితే ప్రస్తుతం డిఆర్ డిపోలలో కిరోసిన్ కూడా లేకపోవడంతో, ఇటు విద్యుత్ సరఫరా లేక అంధకారంలో గడపక తప్పడం లేదని వాపోయారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి తమ గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరణ చేయాలని గిరిజనులు కోరుతున్నారు.

# యువత మత్తు వీడాలి...

## బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలి

### నషా విముక్త భారత్ అభియాన్ ర్యాలీ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

### ఇది జాతీయ సమస్య.. అరికట్టడానికి అందరూ కలిసి రావాలి : సీ.పీ శంఖబ్రత్ భాగ్చీ









**విశాఖ సిటి, పెన్ పవర్ ఆగష్టు 10 :**

డ్రగ్స్, గంజాయి లాంటి మాదక ద్రవ్యాల వినియోగానికి, చెడు వ్యసనాలకు యువత దూరంగా ఉండాలని.. బంగారు భవిష్యత్తు వైపు అడుగులు వేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాల దుర్వినియో గం, దుష్ప్రభావాలపై అవగాహన కల్పించి ప్రజలను వాటికి దూరంగా ఉంచాలనే లక్ష్యంతో కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ చేపట్టిన నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం ఆర్.కె. బీచ్ రోడ్డులో అవగా హన ర్యాలీని పోలీస్ కమిషనర్ తో కలైసి జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థు లు, సామాజిక కార్యకర్తలు, వివిధ విభాగాల అధికారులతో కలిసి ర్యాలీలో భాగస్వామ్యం అయ్యారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ యువత మాదకద్రవ్యాల వినియోగానికి దూరంగా ఉండాలని.. బంగారు భవిష్యత్తు కోసం శ్రమించాలని సూచించారు. డెమోగ్రాఫిక్ డివిడెండ్ అనే కాన్సెప్ట్ పై వ్యసనాల ప్రభావం తీవ్రంగా పడుతుందని పేర్కొన్నారు. గంజాయి మహమ్మారి చాలా సమస్యలకు మూలకర ణంగా నిలుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాల దుష్ప్రభావాల భారి నుంచి బయట పడేందుకు అందరూ డి. అడిక్షన్ సెంటర్ సేవలను అందరూ ఉపయోగించుకో వాలని సూచించారు. కళాశాల, యునివర్సిటీ విద్యార్థులు క్యాంపస్ అంబాసిడర్లుగా తయారవ్వాలని.. తోటి యువతలో మార్పు తీసుకురావాలని హితవు పలికారు. గంజాయి లాంటి మహమ్మారిని తరిమికొట్టేందుకు అన్ని రకాల చర్యలు చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గంజాయి సరఫరా, రవాణాపై ప్రత్యేక దృష్టి సారించి అరికట్టాలి అని పేర్కొన్నారు.పోలీస్ కమిషనర్ శంఖబ్రత్ భాగ్చీ మాట్లాడుతూ నషా అంటే కేవలం గంజాయి వినియోగం మాత్రమే కాదు అన్ని రకాల మత్తు పదార్థాలు, వ్యసనాల అని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం, రవాణా అనేది జాతీయ సమస్య.. దీన్ని అరికట్టేందుకు అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఫ్యాషన్ గా భావించి యువత మత్తులోకి దిగవద్దని.. తర్వాత బాధపడొద్దని హితవు పలికారు. ఈ మధ్యకాలంలో చాలా మంది ఈ ఉచ్చులోకి దిగిపోతున్నారాని వారు సమస్య లోకి చిక్కుకోవటంతో పాటు కుటుంబాన్ని కూడా నెట్టేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మంది తల్లిదండ్రులు తనకు ఫోన్ చేస్తున్నారని.. మా పిల్లలు వ్యసనాల భారిన పడ్డారని వేదన చెందుతూ మాట్లాడుతున్నారని ఈ సందర్భంగా సీపీ గుర్తు చేశారు. దయచేసి యువత వ్యసనాల భారిన పడొద్దని.. తల్లిదం డ్రులకు వేదన మిగల్చొద్దని సూచించారు. రిహేబిలిటేషన్ సెంటర్ల సేవలను అందరూ ఉపయోగించుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ డి.డి. రామారావు, బీసీ సంక్షేమ శాఖ అధికారిణి శ్రీదేవి, విద్య, న్యాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఆగష్టు 15న ప్రతి ఇంటి పైన జాతీయ జండా ఎగరాలి: బీజేపీ

### పాడేరు అసెంబ్లీ కన్వీనర్ :-కూడా కృష్ణారావు పిలుపు



**చింతపల్లి, పెన్ పవర్ ఆగష్టు 10**

ఆర్గార్ తిరంగా యాత్ర కార్యక్రమాన్ని చింతపల్లి మండలంలో భారతీయ జనత పార్టీ పిలుపుమేరకు ప్రతి ఇంట్లో జాతీయ జెండా ఎగరేయాలని మండలంలో తిరంగా ర్యాలీ నిర్వహించాలని జాతీయ భవాని ప్రతి ఒక్కరు చాటి చెప్పాలని మండలంలో కార్యకర్తలందరికీ పినివ్వడమైనది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో పందేలాగా గ్రామాల్లో ప్రచారం చేయాలి కార్యకర్తలకు సూచనలు ఇవ్వడం అయినది ఈ కార్యక్రమం చింతపల్లి మండల అధ్యక్షులు సాగిన బాలకృష్ణ అధ్యక్షతన నిర్వహించడమైనది కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఉమామహేశ్వరరావు బిజెపి పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడా కృష్ణారావు అసెంబ్లీ కో కన్వీనర్ ప్రభాకర్ గిరిజన మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాలయ్య పడాల్ కాదుల్ల శ్రీనివాసరావు ఓబిసి జిల్లా అధ్యక్షులు సుబ్రహ్మణ్యం సోషల్ మీడియా కన్వీనర్ ఈశ్వరరావు యువర్ మోర్చా జిల్లా కార్యదర్శి పి శ్రీను పాల్గొన్నారు.

## 38 జే బస్సు సౌకర్యం ఎమ్మెల్యే గణబాబు ఆదేశాలతో పునః ప్రారంభం





**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగష్టు 10**

పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు గణబా బు ఆదేశాలతో 38 జె క్రాంతి నగర్ బస్సు సౌక ర్యం పునః ప్రారంభమైంది ఎప్పటి నుండో ఉన్న బస్సు సమస్యను జీ.వీ.ఎం.సీ 63 వ కార్పొరేట ర్, స్టాండింగ్ కమిటీ మెంబర్ గల్ల చిన్న ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లినారు. వెంటనే శనివారం నుండి క్రాంతి నగర్ ప్రజలు కోరిక మేరకు క్రాంతి నగర్ జం. నుండి 38 జె.ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు బస్సు ప్రయాణం ప్రజలకు అందుబాటు లోకి తీసుకువ చ్చారు. ఈ కార్యక్రమంలో డిపో బస్సు ఇన్స్పెక్టర్, నాయకులు జెర్రిపోతుల నర్సింగ్ రావు, పుక్కల కృష్ణ, జి కృష్ణ, బి కృష్ణ, ప్రజలు పాల్గొన్నారు.

## బొత్సాను మర్యాదపూర్వకంగా కలిసిన వాసుపల్లి



**విశాఖ సిటీ పెన్ పవర్ ఆగష్టు 10**

మాజీ విద్యా శాఖ మంత్రి , స్థానిక సంస్థల ఎమ్మెల్సీ అభ్యర్థి బొత్స సత్యనారాయణ ను దక్షిణ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం ఉదయం మేఘాలయ హోటల్లో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో బొత్స సత్యనారాయణ కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో బొత్స సత్యనారా యణ విజయం సాధించాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో పేద ప్రజలకు వైసీపీ ప్రభుత్వం అండ గా ఉంటుందని వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. రాజకీయంలో ఎంతో అనుభవమైన బొత్స సత్యనారాయణ ఎమ్మెల్సీగా విజయం సాధిస్తే వై.సి.పి పార్టీతోపాటు పేదలకు కూడా తగు న్యాయం జరుగుతాదనీ వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు.

## ఆదివాసి విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

### కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల హెచ్ఎం ఎస్ బి వి మూర్తి



**కొయ్యూరు పెన్ పవర్ ఆగష్టు 10**

ఆదివాసి గిరిజన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని కొయ్యూరు గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ బి వి మూర్తి ఆకాంక్షించారు. ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని పునస్కరించుకొని పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయులు మూర్తి మాట్లాడుతూ... ఆదివాసి గిరిజనులు నేడు ఎన్నో రంగాల్లో రాణిస్తున్నారని వారిని పూర్తిగా తీసుకోవాలని సూచించారు. ప్రపంచం మొత్తం ఆదివాసి గిరిజనులు సాధిస్తున్న విజయాలను కొనియాడుతున్నారన్నారు. అటుపై ప్రపంచ ఆదివాసి దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయుడు వి శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ కె సుదర్శన్ పలువురు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గణబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన స్టాండింగ్ కమిటీ సభ్యులు

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగష్టు 10**

విశాఖ పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో విశాఖ పశ్చిమ శాసనసభ్యులు గణబాబుని మర్యాద పూర్వకంగాజ కలిసిన జీ.వీ.ఎం.సీ. లో నూతనంగా ఎన్నికైన తెలుగుదేశం,జనసేన , బి.జె.పి ఉమ్మడి ఎన్.డి.ఏ కూటమి అభ్యర్థిలు గా పోటీ చేసి గెలిచిన స్టాండింగ్ కమిటీ సభ్య లు విశాఖ పశ్చిమ నియోజకవర్గ టీ.డీ.పీ కార్పొ రేటర్లు గల్లా పొలిపల్లి (గల్లా చిన్న ) , బొమ్మిడీ రమణ ,శరగడం రాజశేఖర్ మాగెలుపు కి సహక రించిన గణబాబుకి కృతజ్ఞతలుతెలియజేశారు. ఈ సందర్భంగా గణబాబు వారికి అభినందన లు తెలియజేశారు.





### పిల్లలకు విద్యాభివృద్ధికి తోడ్పడుకై

## రెవిన్యూ ఉద్యోగి సహాయం



**కొయ్యూరు,పెన్ పవర్ ఆగష్టు 10:**

విద్యాభివృద్ధికై నిరంతరం సహాయపడుతూ నిరక్షరాస్యత నిర్మూలనకై పాటుపడుతూ దుమంతి సత్యనారాయణ అందిస్తున్న నిత్య సేవలు పట్ల కొయ్యూరు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు. కొయ్యూరు మండల రెవిన్యూ కార్యాలయం లో పనిచేస్తున్న రెవిన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ ఆధ్వర్యంలో శనివారం కొయ్యూరు గ్రామంలో ఏబై మందికి పైగా నిరుపేద గిరి విద్యార్థులకు తన సొంత నిధులతో బుక్స్, పలకలు, పెన్నులు పంపిణి చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరి విద్యార్థులనే వారు చదువుకునేందుకు ఇబ్బంది పడి నిరక్షరాసులు కాకూడదనేదే తన ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. దీనిలో భాగంగానే గత మూడేళ్ళ గా తాను విద్యార్థులకు అవసరమైన బుక్స్, ఇతర సౌకర్యం కల్పిస్తున్నట్టు తెలిపారు. ప్రతి గిరి విద్యార్థి తన వలే చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ లక్ష్యంతోనే సర్వీస్ సేస్తూన్నట్టు తెలిపారు. సమాజంలో తరగనిది దొంగిలించలేనిది విద్యా మాత్రమే అని అన్నారు. పేదరికన్ని జయించే ఏకైక ఆయుధం విద్యా మాత్రమే తెలియజేస్తున్నాన్నారు.ఈ కార్యక్రమం లో పలువురు పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### ఓంకార్ లైన్స్ హెచ్.ఎస్ ఫర్ ద డఫ్ అండ్ డమ్ స్కూల్

## విజేతులైన విద్యార్థులకు బహుమతులు పంపిణీ










**విశాఖ సిటీ, పెన్ పవర్,ఆగస్ట్ 10**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఓంకార్ లైన్స్ హెచ్ఎస్ ఫర్ ద డఫ్ అండ్ డమ్ స్కూల్ వారు శాంతి ఆశ్రమంలో చెవిటి, మూగ విద్యార్థులను ప్రోత్సహించుటకు స్థితప్రజ్ఞా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థిని,విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు నిర్వహించి శనివారం విజేతలకు బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు టీవీ లక్ష్మి మాట్లాడుతూ స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమా లు విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయన్నారు. స్థితప్రజ్ఞ మేనేజింగ్ ట్రస్టీ వైవివి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యా ర్థులు ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబరిచా రని వారిని అభినందించారు. అలాగే విద్యాబో ధన చేస్తున్న ఉపాధ్యాయులను అభినందిం చారు. ఈ కార్యక్రమంలో స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మెంబర్స్ ప్రదీప, దుర్గ బాబు, గణేష్, నవీన్, రామ్ కుమార్, విజయలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగానే స్థితప్రజ్ఞ ఫౌండేషన్ విద్యార్థిని, విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు శ్రీదేవి, ఎస్వీ లక్ష్మి,ఎంవి లక్ష్మి ,ఆర్ దివ్య , కే శిరీష పాల్గొన్నారు.

# మహనీయుడు విగ్రహంపై రాజకీయాలు తగవు

**గాజువాక : పెన్ పవర్, ఆగస్టు 10**

పెదగంట్యాడ జంక్షన్ లో రాష్ట్ర వై సి పి.ఎస్సి సెల్ ప్రధానకార్యదర్శి మార్పూడి పరదేశి ఆధ్వర్యంలో విజయవాడలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్టాట్ యు ఆఫ్ సోషల్ జస్టిస్ పై పై నల్ల రిబ్బన్లు ధరించి నిరసన తెలిపి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు . అనంతరం.మార్పూడి పరదేశి మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్' సామాజిక మహా శిల్పం పై 'కూటమి ప్రభుత్వ దాడిని రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా,ప్రజాస్వామ్య ఖూనీగా కూటమి ప్రభుత్వం రాజ్యోన్మాదాన్ని ఖండిస్తున్నమని అన్నారు.అమరావతి లో అంబేద్కర్ స్మృతి వనం నిర్మిస్తామని గతం లో డాంభికాలు పోయన చంద్రబాబు నాయుడు.ఎక్కడో మారుమూల శాఖమూరులో స్థలం కేటాయించినట్లు ప్రకటించి ఐదేళ్లు వదిలేయడం పాటు.స్మృతివనం చెందిన నిధులు కూడా దారి మళ్ళించారాని అన్నారు. 2019లో ముఖ్యమంత్రి గా బాధ్యతలు చేపట్టిన వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి మహోన్నతంగా అలోచించి.రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మహనీయులు విగ్రహం మారుమూల ప్రాంతంలో కాకుండా విజయవాడ నగరం నడిబొడ్డున నిర్మించి నిలువెత్తు స్పూర్తిని నింపారని అన్నారు.'డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ స్వరాజ్ మైదాన్ 'ప్రాంగణన్నీ అడుగడుగునా అద్భుతాలతో దేశానికీ రోల్ మోడల్గా తీర్చిదిద్దరిని. 18.81 ఎకరాల ప్రాంగణంలో 206 అడుగులు ఎత్తయినా



సామాజిక న్యాయ మహా శిల్పంతో పాటు ఇక్కడ ప్రతీ నిర్మాణం ఓ అద్భుతం. 404.35 కోట్లు రూపాయలు తో నిర్మించిన ఈ ప్రాజెక్టో 81 అడుగుల గల మూడు అంతస్థుల పీఠం పై 125 అడుగుల ఎత్తు గల 510 మెట్రిక్ టన్నుల బరువైన అద్భుతమైన అంబేద్కర్ మహా విగ్రహన్ని చూసి ఓర్వలేక. కపటంతో చంద్రబాబు నాయుడు,నారా లోకేష్ ప్రాబల్యం తో దాడి జరిగింది అన్నారు.తక్షణమే దుండగులను ఎవరైనా వెంటనే పట్టుకొని శిక్షంచాలని.ఈ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్ స్పందించి చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గంట్యాడ



గురుమూర్తి,కటికల కల్పన, మంత్రి శంకర్ నారాయణ,గంట్యాడ గోవింద్,పల్లా పెంటరావు,కాకినాడ పెంటరావు,సంపంగి ఈశ్వర్ రావు,పిట్టా రెడ్డి,బొడ్డ గోవింద్,చిత్రాడ రమణ,గేదల మధుసూన్ రెడ్డి,పెద్దాడ రాము,గంట్యాడ పైడికొండ,కటికల ప్రభాకర్ ,వంగలపూడి శ్రీను,ఎం సూరిబాబు ,తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకుడు పుట్టినరోజు వేడుకలు




**గాజువాక: పెన్ పవర్ ,ఆగస్టు 10**

పారిశ్రామిక ప్రాంత గాజువాక నియోజకవర్గ తెలుగుయువత నాయకుడు 73వార్డు తెలుగుదేశం పార్టీ నాయకుడు వియ్యపు నరేష్ పుట్టినరోజు వేడుకులు గాజువాక పార్టీ ఆఫీస్ లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి గాజువాక నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనువాసు ముఖ్యఅధితిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ లో పనిచేసే ప్రతికార్యకర్తకి తగిన ప్రాధాన్యత ఇస్తామని ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు గొలగాని రమణ వార్డు సీనియర్ నాయకుడు నంబారూ చిన దేముడు పంచదార్ల ఉగ్రం నంబరు దేముడు, సింగూరు అనంత్, నమ్మిసింహాద్రి ,వియ్యపు చంద్రరావు, లక్కోజు దేవి ,డి వి ఎ అప్పారావు, ఉరుకుటి ముత్యాలమ్మ, పరిటాలశ్రీను, పంపన శ్రీను, కురందాస్ కృష్ణ, జ్యోతి, వరలక్ష్మి, రాణి ,ప్రమీల పెంటారావు , లక్ష్మినారాయణ , శ్రీను పంచదార్ల పెంటారావు చిక్కాల ,రాజు , మహేష్. పీర్ బాబా, గోపి ,అజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాసం మొదటి శనివారం అన్న సమారాధన





**గాజువాక పెన్ పవర్, ఆగస్టు10**

జీవీఎంసీ 65 వ వార్డు వాంబే కాలనీ గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, సత్యనారాయణ దంపతులు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ దొడ్డి రమణ సంతోషి కుమారి దంపతుల నేతృత్వంలో ఆలయ సేవకులు ఆర్థిక సహాయంతో భారీ అన్న సమారాధన జరిగినది. ఈరోజు ఉదయం ఆకుల అప్పలసూరి, రమాదేవి దంపతుల, పేరిచర్ల వెంకట సుబ్బరాజు, రామలక్ష్మి దంపతుల, అచ్యుతరామయ్య వారి ఆర్థిక సహాయంతో ఆలయ ముఖ ద్వారమునకు శంకుస్థాపన జరిగినది. ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రావణమాసం ప్రతి శు క్రవారం ఆలయంలో లక్ష్మి దేవి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కోరుకుందాం అని అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించ వలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మిత్తనీ అప్పల రెడ్డి, పెంటకోట రాజు, పందురి సత్యవతి, ఉషారాణి, హిమజ, భవాని, బొబ్బిలి స్వాతి, వెంకటలక్ష్మి, ఈశ్వరమ్మ, సావిత్రమ్మ,నాగమణి, అరుణ, చిన్నమ్మలు, ఎం లక్ష్మి, పద్మావతి, కృష్ణవేణి, కనక, మంగ, సంతోష్, బండారు వరలక్ష్మి, కే భవాని, కొవిరి జానకి, మురళీ రెడ్డి, ఆళ్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# కనువిందు చేసిన మామిడి కొక్కులు..

### పుట్టగొడుగుల వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో..





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు10**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం కంపు మాను పాకలు గ్రామంలో గిరిజనులు ఎంతో ఇష్టపడే మామిడి కొక్కులు( మాష్రూమ్స్ ) మామిడి చెట్టు కాండానికి మొలచి చూడటానికి కనువిందు చేశాయి. స్థానిక గ్రామస్తుడు పాస్టర్ భూపతి సమీపంలో ఉన్న అడవుల వద్ద ఉన్న ఈ కొక్కుల ఫోటోలను తీసి మీడియాకు పంపించారు. పుట్టగొడుగులు జాతికి చెందిన ఈ కొక్కులలో ఎన్నో పోషకాలు ఉంటాయి.పుట్టగొడుగులకు ఉన్న (మష్రూమ్స్) విశిష్టమైన రుచి వల్ల శాకాహారులకూ ఇష్టమైన ఆహారంగా మారింది. రుచిగా ఉండటమే కాక, అద్భుతమైన పోషక విలువలు కలిగి ఉన్నాయి. పుట్టగొడుగుల్లో క్యాలరీలు, కొవ్వులు చాలా మితంగా ఉంటాయి. ఆరోగ్య ప్రయోజనాలు ఉండే విటమిన్లు, ఖనిజాలు ఎక్కువే. పరిమిత క్యాలరీల వలన అధిక మొత్తంలో తీసుకొన్నా బరువు తగ్గేందుకు ఇవి ఉపయోగపడతాయి. గిరిజనులు వీటిని ఎంతో ఇష్టంగా ఆహారంగా తీసుకుంటారు.

# విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ హెల్త్ ప్రాజెక్ట్

### కమ్యూనిటి కుశల్ మిత్ర మెంబెర్స్ ద్వారా శిక్షణ




**విశాఖ సిటి పెన్ పవర్ ఆగస్టు 10**

మధురవాడ స్వతంత్ర నగర్ అంగన్ వాడీ కేంద్రంలో వాసవ్య మహిళా మండలి విప్రో కేర్ కుశాల్ మెటర్నిటీ హెల్త్ ప్రాజెక్ట్ ద్వారా కమ్యూని టి లో ఉన్న కుశల్ మిత్ర మెంబెర్స్ ద్వారా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది కౌమార దశలో వస్తున్న లక్షణాలు తీసుకోవాల్సి న జాగ్రత్తలు కోసం తేలియజేశారు ఋతుక్రమం సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియ జేశారు గర్భిణీ స్త్రీలు తల్లి బిడ్డ సంపూర్ణ ఆరో గ్యంగా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకో వాలో తేలియజేశారు బాలిం తలు తల్లి బిడ్డను ఏ విధంగా సంరక్షణ మరి యు తల్లి పాలు ఉపయెగాలు కోసం చెప్పారు మెనోపాజ్ సమ యంలో వచ్చిన లక్షణాలు మరియు ఎలాంటి జాగ్రత్తలు తీసు కోవాలో తేలియజేశారు మరి యు క్యాన్సర్ లో రకాలు లక్షణాలు తొలిదశలో నే జాగ్రత్తలు తీసుకోన్న ట్లుయితే క్యాన్సర్ ని నివారించవచ్చు. ఈ కార్యక్రమానికి కమ్యూనిటి కో ఆర్డినేటర్స్ కె.వి.పార్వతి,ఎం వర లక్ష్మి,ఎస్ రాశి,కుశల్ మిత్ర మెంబెర్స్ ఎస్ ప్రశాంతి, టి.మాధవి మరియు కమ్యూనిటి మెంబెర్స్ పాల్గొన్నారు.

# మంచినీటి ట్యాంక్ మరమ్మత్తులను దగ్గరుండి బాగు చేయించుకుంటున్న గ్రామస్తులు..



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఆగస్టు 10**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల గ్రామంలో మంచినీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఉండటానికి పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టారు. మంచినీటి ట్యాంక్ నుండి పైపుల మరమ్మత్తు జరుగుతున్నప్పుడు వంచుల గ్రామస్తులు దగ్గరుండి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకుడు లొంజా గణపతి, గ్రామస్తులు రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**అరకులోయ పెన్ పవర్ 10**



అరకులోయ నియోజకవర్గ మండల కేంద్రంలో శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, యుటిఎఫ్ ఆవిర్భావించి 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించుకుం టున్నామని వారు ఒక ప్రకటనలో తెలిపారు, ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు టీ చిట్టిబాబు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం బలోపేతం చేయుటకు అందరూ కృషి చేయాలని అలాగే 50 సంవత్సరాల స్వర్ణ ఉత్సవంనకు డిసెంబర్ 13, 14, 15 తారీ కులో ఘనంగా నిర్వహించుటకు అందరు భాగస్వామ్యం కావాలని పిలు పునిచ్చారు. ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు టి విజయ్ ప్రధాన కార్యదర్శులు రామచంద్రరావు సీనియర్ కార్యకర్తలు రామచంద్రరావు, ఎం రమణమూర్తి ,స్వామి తదితరులు, యుటిఎఫ్ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

### సామాజిక మహా శిల్పం పై దాడికి నిరసనగా

# కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించిన కె.కె రాజు



**విశాఖ సిటి, పెన్ పవర్ ఆగస్టు 10 :**

డా. బాబా సాహెబ్ అంబేద్కర్ "సామాజిక మహా శిల్పం పై" దాడికి నిరసనగా శనివారం విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఆధ్వర్యంలో 55 వార్డు ధర్మానగర్ హైవే డా? బాబా సాహెబ్ అంబేద్కర్ గారి విగ్రహం వద్దజ కొవ్వొత్తుల ప్రదర్శన నిర్వహించారు. ముందుగా డా" బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ సంద ర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం పై దాడి చేయడమంటే దేశ ప్రజలను అవమానించటమేనని అన్నారు.బాబా సాహెబ్ అంబేద్కర్ గారి "సామాజిక మహా శిల్పంపై" కూటమి ప్రభుత్వ దాడిని రాజ్యాంగ నిర్మాతకు జరిగిన అవమానంగా, ప్రజాస్వామ్య ఖూనీగా భావిస్తూన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు కోలా గురువులు ,ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాసరా వు,కార్పొరేటర్లు కె.అనిల్ కుమార్ రాజు,సాడి పద్మారెడ్డి,బర్కత్ అలీ,మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్,వార్డు అధ్యక్షులు పైడి రమణ,దుప్పలపూడి శ్రీనివాసరావు,మాజీ డైరెక్టర్లు పైడి






శ్రీను,నూకరాజు,కె.సుశీల,దిడ్డి రమేష్,యస్.సి సెల్ నాయకులు వై.సిందార్ధరా జు,చిరంజీవి,కె.చిన్నా,సొండి సురేష్, సుకుమా ర్,రత్నం,సురేష్,వై.వి.యన్ రాజు, కృపా, యస్.ఏ స్వామి,కరుణ,లక్ష్మి,ధర్మవతి మరియు యస్.సి సెల్ పెద్దలు,సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు సభ్యులు, బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు,మహిళలు తదిత రులు పాల్గొన్నారు.

# స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శన

### నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 10 :**

స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ నుశనివారం సందర్శించిన సీ.పీ పోలీస్ స్టేషన్ వద్దకు వచ్చిన ఫిర్యాదుదారుల తో అధికారులు మరియు సిబ్బంది ప్రవర్తిస్తున్న తీరును స్వయముగా పరిశీలించారు, వారి సమస్యలను తెలుసుకొని, పోలీస్ స్టేషన్ నుండి వాటిని పరిష్కరిస్తున్న తీరును పరిశీలించారు, అనంతరం స్టేషన్ మొత్తం నిశితంగా పరిశీలించిన సి.పి స్టేషన్ ఆనుకొని ఉన్న ఖాళీ ప్రాంతాలను వ్యర్థాలతో నింపకుండా, ఆయా ఖాళీ ప్రాంతాలను శుభ్రము చేయించి, మొక్కలు నాటాలని ఆదేశించారు, స్టేషన్ లోపల మొత్తం పరిశీలించిన సిపి గారు స్టేషన్ నందు సిబ్బంది పనితీరును స్వయంగా పరిశీలించారు, స్టేషన్ తో పాటుగా మరుగు దొడ్లను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనీ ఆదేశించారు, స్టేషన్ నందు ఎల్లవేళలా తగు సిబ్బంది అందుబాటులో ఉండాలనీ ఆదేశించారు, పెండింగ్ కేసులు తక్షణం పరిష్కరించాలని తెలిపారు, అన్ని రిజిస్టర్లు ఎల్లవేళలా అప్డేట్ గా ఉండాలని ఆదేశించారు. సిబ్బందితో మాట్లాడుతూ వారికి సమస్యలు ఏమైనా ఉంటే తెలుపమని అడిగారు , సిబ్బంది తెలిపిన కొన్ని సమస్యలను తక్షణ పరిష్కారం కొరకు చర్యలు తీసుకున్నారు, అదేవిధముగా సిబ్బందికి కుటుంబ పరముగా, ఉద్యోగం పరముగా, ఇతర ఏ సమస్యలు ఉన్నా తాము ఇచ్చిన 7995095799 నెంబరుకు తెలియపర చమని తెలిపారు, అనంతరం స్టేషనుకు ఫిర్యా దులకు వచ్చే ఫిర్యాదుదారులతో



స్పందిస్తున్న తీరు తెలుసుకొని ,ఫిర్యాదుదారులకు మర్యాద ఇస్తూ వారి సమస్యలను కూర్చోబెట్టి వినాలని, వాటిని పారదర్శకముగా విచారణ చేసి త్వరిత గతిన పరిష్కారించాలని తెలిపారు, క్రైమ్ పోలీస్ స్టేషన్ అవరణలోగల సీజ్ చేయబడిన , వినియోగం లో లేని వాహనాలను పాడవకుండా తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు, స్టేషన్ లో పలు విభాగాలలో పనిచేస్తున్న అధికారులు మరియు సిబ్బందితో వారి విధి విధానాలు నిర్వహిస్తున్న తీరు పరిశీలించి పలు సూచనలు చేశారు.స్టీల్ ప్లాంట్ స్టేషన్ పరిధిలో గల అన్ని సెక్టర్లలో యెటువంటి దొంగతనాలు,



అసాంఘిక చర్యలూ జరగకుండా క్రైమ్ పోలీసులు పోలీ సింగ్ చేయాలనీ, సీ.సీ.టీవీ కెమెరాలు మరిన్ని వినియోగించు విధముగా చర్యలు తీసుకోవా లని తెలిపారు, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్ యొక్క ప్రతి కదలిక ఎల్లవేళలా పరిశీలించా లనీ, గంజాయి రవాణాదారులను అరెస్టు చేయాలనీ, స్టేషన్ల పరిధిలో ఒక్క గంజాయి పెడ్లర్ కూడా ఉండరాదని స్పష్టమైన అదేశాలు జారీ చేశారు, విధులలో ఎటువంటి అధికార దుర్వినియోగానికి పాల్పడినా కఠిన చర్యలు తీసుకోబడతాయనీ కావునా ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని ఈ సందర్భముగా తెలియజేశారు.

# లోతు గెడ్డ బ్రిడ్జి వాహనాల తనిఖీలు

# భారీ గంజాయిని పట్టివేత



చింతపల్లి ఆగస్టు 10 పెన్ పవర్

అన్నవరం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంఘటనకు సంబంధించి రంపచోడవరం ఏ ఎస్ పి,చింతపల్లి అదనపు ఎస్ పి గా బాధ్యతలు నిర్వహిస్తున్న జగదీష్ అదాని అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని అన్నవరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ రాజారావుకు శుక్రవారం ఉదయం అందిన పక్కా సమాచారం మేరకు లోతు గెడ్డ బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తుండగా అటుగా వస్తున్న ద్విచక్ర వాహనం,ఒక ఆటోను ఆపి తనిఖీ చేయగా వాటిలో అక్రమంగా తరలిస్తున్న గంజాయి పట్టుబడిందన్నారు. పట్టుబడిన గంజాయిని, ఆటోను, ద్విచక్ర వాహనాన్ని అదుపు లోకి తీసుకొని 2 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారన్నారు. పట్టుబడిన గంజాయి సుమారు 102.1 కి.లోలు ఉంటుందన్నారు. దాని విలువ సుమారు రూ.5 లక్షల వరకు ఉంటుందన్నారు.ఒరిస్సా రాష్ట్రం నుంచి కాకినాడకు అల్లూరి సీతారామ రాజు జిల్లా మీదుగా అక్రమంగా తరలిస్తున్న జి మాడుగుల మండలం, పాలమామిడి పంచాయతీ,ఏడుచావళ్లు గ్రామానికి చెందిన మర్రి శివ రావు, మండలంలోని లోతుగెడ్డ,బందబయలు గ్రామాలకు చెందిన చిక్కం



ప్రసాద్, కుందేటి నాగేశ్వరరావు,లోతుగెడ్డ పంచాయతీ,చెరుకు పాకలు,దోమలు గొంది గ్రామాలకు చెందిన ఏళ్లేటి అర్జున్,కొస్పోట శ్రీనుబాబులను అదుపులోనికి తీసుకొని అరెస్టు చేశామన్నారు.రాష్ట్రాన్ని మారక ద్రవ్య రహిత రాష్ట్రంగా మార్చాలనే ఉద్దేశంతో రాష్ట్ర డిజిపి ద్వారకా తిరు మలరావు ఆదేశాల మేరకు పటిష్టమైన 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా జిల్లా జిల్లా ఎస్ పి అమిత్ బర్దర్ పర్యవేక్షణలో గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న నిందితుల ఫార్వర్డ్ లింక్,ట్యాక్వర్డ్ లింకులను విచారించి సంబంధిత నిందితులను, త్వరలో అరెస్ట్ చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సిఐ రమేష్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎన్.డి.ఆర్.ఎఫ్.కమాండెంట్‌గా వేటపాలెం మండలవాసి బాధ్యతలు స్వీకరించటం గర్వంగా ఉంది

### పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు



వేటపాలెం, ఆగస్టు 10,పెన్ పవర్

మూడు రాష్ట్రాలను పర్యవేక్షించే,విజయవాడ కేంద్ర కార్యాలయ ఎన్.డి.ఆర్.ఎఫ్. కమాండెంట్ గా, వేటపాలెం మండలవాసి బాధ్యతలు స్వీక రించటం గర్వంగా ఉందని, పట్ట భద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బారావు హర్షం వ్య క్తం చేశారు. పట్టభద్రుల సంఘం ఆధ్వర్యంలో, చీరాల నియోజక వర్గం, వేటపాలెం మండలం, పందిళ్ళపల్లి వాసి ఊటుకూరి వెంకట నాగ ప్రసన్న కుమార్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫో ర్స్(ఎన్.డి.ఆర్.ఎఫ్.), విజయ వాడ కేంద్ర కమాండెంట్ గా, బా ధ్యతలు స్వీకరించిన సందర్భం గా, పట్టభద్రులసంఘ ప్రతినిధు లు వారిని కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఊటుకూరి వెంకట నాగ ప్రసన్న కుమార్ మాట్లాడుతూ, గుజరాత్, రాజ స్థాన్ రాష్ట్రాలలో,నేషనల్ డిజా స్టర్ రెస్పాన్స్ ఫోర్స్ కమాండెం ట్ గా చేసి, నేడు స్వరాష్ట్రంలో ని విజయవాడ ప్రధాన కార్యా లయంలో, కమాండెంట్ గా బా ధ్యతలు స్వీకరించడం ఆనం దంగా ఉందన్నారు. ఈ సంద ర్భంగా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు ప్రత్తి వెంకట సుబ్బా రావు మాట్లాడుతూ, ప్రసన్నకు మార్ సి ఆర్ పి ఎఫ్ లో కమాం డెంట్ గా, పలు విపత్కర పరిస్థి తుల నుండి ప్రజలను కాపాడి, ప్రధానమంత్రి మోడీ మన్నన పొంది, అనేక అవార్డులతో పా టు, రాష్ట్రపతి నుండి ఉత్తమ సేవా అవార్డు పొందటం ప్రశంస నీయమన్నారు. జాతీయ విప త్తుల విభాగం ద్వారా, ఇంకా ఎంతో సేవలను అందించి, ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో పట్టభద్రుల సంఘం సహాయ కార్యదర్శి చుండూరి నాగాంజ నేయులు, ఊటుకూరి శ్రీమన్నా రాయణ, ఊటుకూరి సుబ్బారా వు, మంచికంటి వెంకటేశ్వర్లు, క్రేన్ సత్యం తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన టిడిపి నాయకులు



పెన్ పవర్ - శ్రీకాళహస్తి, ఆగస్టు 10

శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా బొజ్జల సుధీర్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన 50 రోజులకే తండ్రికి మించిన తనయుడుగా పేరు తెచ్చుకున్నారని శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన టిడిపి నేత జయప్రకాష్ అన్నారు. శ్రీకాళహస్తి పట్టణంలో 50 రోజులలో జరిగిన అభివృద్ధికి గుర్తుగా జయప్రకాష్ ఆధ్వర్యంలో 50 మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...50 రోజులలో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి రాజీవ్ నగర్‌లో అక్రమ కట్టడాలు కూల్చి కబ్జాలకు పాల్పడిన వారిపై ఉక్కుపాదం మోపరన్నారు.శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో దళారీ వ్యవస్థను రూపు మాపి దేవస్థానం ఆదాయం గణనీయంగా పెరిగేలా చేయడం, మునిసిపాలిటీ పరిధిలోని కాలువలకు పూడిక తీయించి స్వచ్ఛ శ్రీకాళహస్తికి శ్రీకారం చుట్టడం, సంక్షేమ హాస్టళ్లను కార్పొరేట్ స్థాయిలో అభివృద్ధి చేయడం, రౌడీయిజంపై కన్నెర్ర చేసి ప్రశాంతమైన వాతావరణం తీసుకువచ్చారని, పట్టణంలోని 4 మాడ వీధులలో రాజకీయ ఫ్లెక్సీలు లేకుండా చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే అంచనాలకు మించి శ్రీకాళహస్తిని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు లోకేష్, యశ్వంత్, మీర్జా, కరీం, అభిరాం తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఘనంగా యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు

(యూటీఎఫ్-శ్రీకాళహస్తి)

పెన్ పవర్ - శ్రీ కాళహస్తి, ఆగస్టు 10

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (50వ ఆవిర్భావ) స్వర్ణోత్సవ వేడుకలు స్థానిక సిఐటియు కార్యాలయం వద్ద శనివారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా యూటీఎఫ్ పథకాన్ని ఆవిష్కరించి ఉపాధ్యాయుల ఐక్యత వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కేఎస్బీ సూర్యప్రకాష్, రాష్ట్ర నాయకులు జీ శ్రీనివాసులు సంయుక్తంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికై యూటిఫ్ అలుపెరుగని పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. సామాజిక స్పృహ కలిగిన సంఘంగా యూటీఎఫ్ ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, ఉపాధ్యాయులకవసరమైన సౌకర్యాలు కల్పించడానికి శక్తి వంచన లేకుండా పాటుపడిందని తెలిపారు. నేటికీ అవినీతికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం చేస్తున్న యుటిఎఫ్ స్వర్ణోత్సవ వేడుకలు జరుపుకోవడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం శివనాధపురం వద్ద ఉన్న అమ్మ వృద్ధ మహిళా ఆశ్రమంలోని వృద్ధులకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి కే మోహన్ బాబు, సి వెంకటకృష్ణ, ఓ విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ వై విజయశ్రీ, ఆడిట్ కమిటీ సభ్యురాలు ఓ దీపిక, ఐక్య ఉపాధ్యాయ కమిటీ కన్వీనర్ ఓ మునెయ్య, కుటుంబ సంక్షేమ డైరెక్టర్ కె భక్తవత్సలం, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బరామయ్య, సీనియర్ నాయకులు గోపాలకృష్ణ, సుబ్రహ్మణ్యం, శ్రీలత, సుజాత, విజయ శేఖర్, చంద్రశేఖర్, చెంచయ్య, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ కాళహస్తీశ్వరుని భద్రత గాలిలో....!

### పనిచేయని లగేజీ స్కానర్లు.... దిష్టిబొమ్మల్లా మెటల్ డిటెక్టర్లు...

### కనిపించని హ్యాండ్ డిటెక్టర్లు.....

పెన్ పవర్ - శ్రీ కాళహస్తి,ఆగష్టు 10

శ్రీకాళహస్తీశ్వరా ఆలయానికి రాహు కేతు పూజల ద్వారా రోజు రోజుకు ఆదరణ పెరుగుతున్నది. ఆలయం,ఆలయ అదాయం కూడా అభివృద్ధి చెందుతున్నది. వసతుల కల్పనలో మాత్రం అభివృద్ధి కనిపించడం లేదు. అదేవిధంగా భద్రత చర్యలు నామమాత్రంగా ఉన్నాయి. దాడులు జరిగే అవకాశాలున్నాయని నిఘా అధికారులు హెచ్చరిస్తున్నా భద్రతా వ్యవస్థ డొల్లతనంగా ఉంది. భద్రత కోసం కొనుగోలు చేసిన పరికరాలు అన్నీ మూలన పడ్డాయి. తూర్పు గోపురం, దక్షిణ గోపురాల వద్ద ఏర్పాటు చేసిన లగేజీ స్కానర్లు అప్పుడప్పుడు మాత్రమే పని చేస్తాయి. మెటల్ డిటెక్టర్లు ఏవీ పనిచేయడం లేదు. చేతి డిటెక్టర్లు కూడా కనిపించడం లేదు. లగేజ్ బ్యాగులు ఆలయంలోకి వెళ్లాలంటే స్కానింగ్ చేసిన తర్వాత తీసుకెళ్లాల్సి ఉంటుంది. అయితే స్కానర్లు పనిచేయవు. ఎస్పీఎఫ్, హోంగార్డులు, ప్రైవేటు సెక్యూరిటీ సిబ్బందిని భద్రత కోసం వినియోగిస్తున్నారు. సెల్ ఫోన్లు, కెమెరాలు, లగేజిలు లోపలకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అయితే ఇది సక్రమంగా అమలు కావడం లేదు. ఏడాదికి సుమారు 150 కోట్ల రూపాయల ఆదాయం వస్తున్నా భద్రత విషయంలో అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవడం లేదు. సిబ్బంది సంఖ్యను పెంచడంతో పాటు అవసరమైన యంత్రాలను వినియోగించాల్సి ఉంటుంది. భద్రతా పరమైన చర్యలు తీసుకోవాలని పలువురు అధికారులు నివేదికలిచ్చారు. అయితే నివేదికలు అమలు కావడం లేదు. కరోనా సమయంలో శివలింగం, నంది విగ్రహాలను భక్తులు ఆలయంలోకి తీసుకెళ్లి ప్రతిష్ట చేశారు. ఆ తర్వాత వెలుగులోకి వచ్చింది. ఈ ఏడాది జరిగిన మహా




శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు ఒక బాలుడు అర్ధరాత్రి తర్వాత ఆలయంలో నుంచి బయటకు రావడం కలకలం రేపింది. ఇంత జరిగినా విచారణ లేదు. ఎవరిపైనా చర్యలు లేవు. ఇటువంటి భద్రతా లోపాలు చాలానే ఉన్నాయి అధికారులు సరైన రీతిలో స్పందించడం లేదు. ఏదైనా సంఘటన జరిగిన తర్వాత స్పందించడం, కొన్ని రోజులు హడావుడి చేయడం, ఆ తర్వాత మర్చిపోవడం మామూలుగా మారిపోయింది. అధికారులు ఇప్పటికైనా కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## రాష్ట్రానికి పెట్టుబడులు అడ్డుకోవాలనే జే-గ్యాంగ్ కుట్రలు: ప్రత్తిపాటి



చిలకలూరిపేట పెన్ పవర్ ప్రతినిధి ఆగస్టు 10

రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులు అడ్డుకోవాలని, బ్రాండ్ ఏపీని దెబ్బతీయాలనే కొంతకాలంగా జే- గ్యాంగ్ కుట్రలు చేస్తోందని నిప్పులు చెరిగారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వం కొలువుదీరి కొన్నిరోజులే అయిన విషయం కూడా మరిచిపోయి... ఇక్కడ ఏదో జరిగిపోయిందంటూ కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారాయన. అయిదేళ్ల జగన్ హయాంలో వాళ్ల అరాచకాలకు భయపడి పారిపోయిన పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తల్ని తిరిగి రాష్ట్రానికి ఆహ్వానించి ఆంధ్రప్రదేశ్ పున: నిర్మాణం కోసం చంద్రబాబు శ్రమిస్తుంటే వాటిని ఓర్వలేక పేటియం బ్యాచ్‌ల తో తప్పుడు ప్రచారాలకు దిగుతున్నారని మండిపడ్డారాయన. కొన్నిరోజులుగా వైకాపా చేస్తున్న ఫేక్ ప్రచారాలు, అంబేద్కర్‌కు అవమానం అంటూ చేస్తున్న దుష్ప్రచారంపై శనివారం విడుదల చేసిన ఒక పత్రికాప్రకటనలో వైకాపా తీరును ఈ మేరకు తీవ్రస్థాయిలో తూర్పారాబట్టారు ప్రత్తిపాటి. ఇక్కడ పెయిడ్ బ్యాచ్‌లతో గల్లీల్లో ఆందోళనలు చేయిస్తూ, అక్కడ దిల్లీ రాష్ట్రపతి పాలన అంటూ హంగామా చేస్తున్న జగన్ రెడ్డి అసలు ఉద్దేశం రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవడమే అని స్పష్టంగా కనిపిస్తోందన్నారు. అహంకారానికి, అరాచకానికి పెట్టిందిపేరుగా అయిదేళ్ల పాలన సాగించిన జగన్ రెడ్డికి అసలు బాబా సాహెబ్ అంబేద్కర్ పేరు ప్రస్తావించే అర్హత ఉందా అని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో దళితులకు అందిస్తున్న 27 రకాల సంక్షేమ పథకాలను రద్దు చేసిన వ్యక్తి, వారిపై అంతులేని దాడులు, అత్యాచారాలు చేయించిన ఫ్యాక్షనిస్టు అయిన జగన్ గతాన్ని మరిచి గజినీలా ప్రవర్తిస్తున్నారని మండిపడ్డారు.

## కార్యదర్శులు, సర్పంచులకు

# ముగిసిన శిక్షణ తరగతులు

### మూడు రోజులు జరిగిన శిక్షణ




గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 10:

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు ఈ నెల 8 నుండి 10వ తేదీ వరకు మూడు రోజులపాటు రిఫ్రెషర్ శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు అన్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ డైరెక్టర్,ఏపీ ఎస్ఐఆర్డీ ఆదేశముల ప్రకారము గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికలు వాటి ఆవశ్యకత, గ్రామ పంచాయతీలలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణ, ఎల్ఈడీ బల్బులు వాటి నిర్వహణ, గ్రామపంచాయతీ ఖర్చులు మరియు ఆదాయ వనరులు విషయములపై పూర్తి సమాచారమును అనుభవం గల మరియు పై అంశాల్లో శిక్షణ పొందిన వారి ద్వారా శిక్షణా తరగతులను నిర్వహించవలసిందిగా కోరి ఉన్నందున, పై తెలియజేయబడిన అంశములతో శిక్షణ తరగతులను నిర్వహించడమైనదన్నారు. గుడ్లూరు గ్రామంలో ఉన్న చెత్త సేకరణ కేంద్రం వద్దకు అందరూ పంచాయతీ కార్యదర్శులు మరియు సర్పంచులు ఫీల్డ్ విజిట్ కు వెళ్లి అవగాహన పొందడమైనదన్నారు. పై శిక్షణా తరగతులకు మొదటి రోజున డివిజనల్ పంచాయతీ అధికారి కె. కృష్ణమోహన్, రెండవ రోజున కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు మరియు మూడవ రోజున



డిప్యూటీ డైరెక్టర్ ఏపీ ఎస్ఐఆర్టి విజయవాడ జె.రామనాథం మరియు ఏ.అమర్ బాబు డిస్ట్రిక్ట్ ట్రైనింగ్ సెంటర్ మేనేజర్ లు హాజరై శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందన్నారు. ఈ శిక్షణా కార్యక్రమంలో సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు ఇపిఓపిఆర్డి ఎం.చంద్రశేఖర్ మరియు ఎంపీడీవో వై వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో మల్కాపురం, గాజువాక పోలీస్ స్టేషన్లకు 50 రహదారి బారికేడ్స్

విశాఖ సిటీ, పెన్ పవర్, ఆగస్టు 10

కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సౌజన్యంతో శనివారం మల్కాపురం, గాజువాక పోలీస్ స్టేషన్లకు 50 రహదారి భద్రత బారికేడ్స్ ను గాజువాక ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఐనా కోటేశ్వరరావుకీ, మరియు మల్కాపురం ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖరావు కీ కోరమండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ డి.జి.ఎం హెచ్.ఆర్ రెడ్డిపల్లి శ్రీనివాసరావు అందజేశారు . ఈ కార్యక్రమం లో కోరమండల్ సంస్థ ముఖ్య భద్రత అధికారి ఐనా పిల్లా నారాయణ పాత్రు డు, హెచ్.ఆర్ సీనియర్ మేనేజర్ కె. శ్రీకాంత్, సి.ఎస్.ఆర్ డిప్యూటీ మేనేజర్ స్. వెంకట రమణ పాల్గొన్నారు.



## దేవాలయానికి బీరువా బహుకరణ





**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10**

ఉలవపాడు మండలంలోని రాజుపాలెం సాయిబాబా గుడికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి ,ధర్మపత్ని రమాదేవి సుమారు 15 వేల రూపాయల విలువైన బీరువాను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ 30 సంవత్సరాల వివాహ దినోత్సవ సందర్భంగా తమకెంతో ఇష్టమైన సాయిబాబా గుడికి బీరువాను అందజేసినట్లు తెలిపారు. అనంతరం సాయిబాబా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బెల్లం రామకృష్ణకు దామచర్ల సత్య పరామర్శ



**జరుగుమల్లి పెన్ పవర్, ఆగస్టు 10**

కొండపి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు బెల్లం రామకృష్ణ మాతృమూర్తి పద్మ ఇటీవల శివైక్యం పొందగా నేడు వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. యువత అధ్యక్షులు బెల్లం రామకృష్ణకు తానున్నాను ఎటువంటి భయం లేకుండా ఉండాలని భరోసా కల్పించారు. జీవితంలో ఒడిదుడుకులు సర్వసాధారణమని ప్రతి వ్యక్తి తన జీవిత గమన పయనాలను దాటాల్సిందేనని కావున కుటుంబ సభ్యులందరూ మనోధైర్యంతో ఉండాలని సత్య బెల్లం కుటుంబ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జరుగుమల్లి మండల నాయకులు శేషారెడ్డి, స్థానిక నాయకులు నలమోతు వెంకటేశ్వర్లు ఉన్నారు.

## బాపట్ల సీఐని కలసిన తెదేపా నాయకులు



**బాపట్ల పెన్ పవర్ ఆగస్టు 10:**

బాపట్ల టౌన్ సిఐగా బాధ్యతలు చేపట్టిన సీఐ ఆర్. అహ్మద్ జానీ నీ తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంటరీ మహిళా అధికార ప్రతినిధి దగ్గుమల్లీ రాణి మర్యాద పూర్వకంగా కలిశారు.శనివారం పట్టణ పోలిస్ స్టేషన్ లో సీఐ నీ మర్యాదపూర్వకంగా కలసి బొకే అందించారు.

## కందుకూరు ఎంపీడీవో బదిలీ

**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10**

కందుకూరు మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రమీల రాణి బదిలీ అయ్యారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ఆమె నెల్లూరు జిల్లాలో ఎంపీడీవోగా పని చేస్తూ.. బదిలీపై కందుకూరు మండలం ఎంపీడీవోగా వచ్చారు. తిరిగి ఆమెను సొంత జిల్లాకు బదిలీ చేస్తూ జెడ్పీసీఈఓ ఆదేశాలు జారీ చేయడంతో ఆమెను శనివారం మండల పరిషత్ అధికారులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.



# యు.టి.ఎఫ్ పతాక ఆవిష్కరణ

















**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10**

ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఏర్పడి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కందుకూరులోని దాచూరి రామిరెడ్డి విజ్ఞాన్ భవన్ (యూటీఎఫ్ ఆఫీస్) వద్ద యుటిఎఫ్ పతాకాన్ని సీనియర్ నాయకులు ముప్పరాజు కోటేశ్వరావు ఎగురు వేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చరిత్ర సంక్షోభాల నుంచి కొత్త శక్తులు ఉద్భవిస్తాయని ఆ క్రమంలోనే 1969 – 74 మధ్య ఉపాధ్యాయ ఉద్యమంలో ఏర్పడిన సంక్షోభం నుంచి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అవతరించిందని పేర్కొన్నారు. ఆనాటి నుండి రాష్ట్ర ఉపాధ్యాయ ఉద్యమంలో అగ్రగామి సంఘంగా ఎదిగి ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు అనేక పోరాటాలు చేసి, విజయాలు సాధించిందని పేర్కొన్నారు. ఆ క్రమంలోనే రీ గ్రూపింగ్ స్కేల్స్,ఆటోమేటిక్ అడ్వాన్స్మెంట్ స్కీము, ట్రిపుల్ బెనిఫిట్ పెన్షన్ స్కీము, అప్రెంటీస్ విధానం రద్దు,అప్రెంటిస్ పీరియడ్ కు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు సాధించడం,స్పెషల్ టీచర్ సర్వీసు క్రమబద్ధీకరించడం, ఉపాధ్యాయులకు బదిలీల నందు పారదర్శక విధానమైన కౌన్సిలింగ్ విధానం, ఇలాంటివి మరెన్నో విజయాలు సాధించిందని తెలియజేశారు. రాబోయే రోజుల్లో యుటిఎఫ్ కార్యకర్తలు మరింత సమరసీలంగా సమస్యల మీద పోరాటం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖల అధ్యక్ష కార్యదర్శులు, సీనియర్లు,జిల్లా కార్యదర్శి పి వెంకటేశ్వర్లు,ఎం.మాధవరావు,ఎం.హనుమంతరావు, జి.మాధవరావు,ఎస్. శాంతకుమారి ఓ.వి. రమణయ్య, ఎం. కొండయ్య,జి.సతీష్, జి. శ్రీనివాసులు 50 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

**గుడ్లూరులో రక్తదాన శిబిరంల...:** యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేళ పతాకావిష్కరణ, రక్తదాన శిబిరం నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ పతాకావిష్కరణ కార్యక్రమం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ మూల సిద్ధాంతాలలో ఒకటి అయిన సామాజిక స్పృహ లో భాగంగా యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ మరియు రోటరీ క్లబ్ కావలి వారు సంయుక్తంగా రక్త దాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని గుడ్లూరు మండల విద్యాశాఖ అధికారి గోవర్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు గుడ్లూరు మండల శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఔత్సాహిక యువకులు 43 మంది పాల్గొని రక్తదానం చేశారు. కార్యక్రమంలో యుటిఎఫ్ కందుకూరు డివిజన్ పరిధిలోని లింగసముద్రం, కందుకూరు, వలేటివారిపాలెం, పొన్నలూరు మండలాల నుండి సుమారు 25 మంది కార్యకర్తలు ర్యాలీగా కందుకూరు నుండి గుడ్లూరు కు వచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రక్త స్వీకర్తలుగా రెడ్ క్రాస్ కావలి వారు సహకారం అందించారు. డివిజన్ పరిధిలోని అన్ని మండలాలు ప్రకాశం జిల్లా పొన్నలూరు మండలం నుండి వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతీ యూటీఎఫ్ కుటుంబ సభ్యునికి బాధ్యులకు గుడ్లూరు మండల శాఖ ధన్యవాదాలు, ఉద్యమాభినందనలు తెలియజేశారు.

## వయనాడ్ బాధితులను ఆదుకోవాలి : ఆరేటి



**పొన్నూరు టౌన్ పెన్ పవర్ ఆగస్టు 10**

వాయినాడ్ బాధితులను ప్రజలు ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు పిలుపునిచ్చారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కేరళ రాష్ట్రం వయనాడ్ జిల్లాలో అనేక గ్రామాలు ముంపుకు గురవట మే కాక కొండచరియలు విరిగిపడి నందువలన అనేక గ్రామాలు స్మశానం గా మారాయి. ప్రాణ ఆస్తి నష్టం విపరీతముగా జరిగాయని అన్నారు. అనేక శవాలు ఇంకా శి ధి లాలనుండి తీస్తున్నారని తల్లులు కోల్పోయిన బిడ్డలు. ఎందరో అనాదులుగా మారారని, విపరీతమైన ప్రాణ నష్టం ఆస్తి నష్టం జరిగింది. వారిని ఆదుకొనే నిమిత్తం ఇప్టా జాతీయ కౌన్సిల్ పిలుపుమేరకు ఆంధ్ర ప్రదేశ్ ప్రజా నాట్యమండలి ఆధ్వర్యములో ప్రజలకోసం ప్రజల నుండి విరాళాలు సేకరించి వారికి పం ప టము జరుగు తుందన్నారు. ప్రజలు అధిక సంఖ్య లో విరాళాలు అందించి సహకరించ వలసినదిగా విజ్ఞప్తి చేశారు. వైనాడు జిల్లాలో జరిగిన ప్రాణ,ఆస్తి నష్టం గురించి ప్రజా నాట్యమండలి కళా కారుడు గంటా. రాజేంద్ర కుమార్ పాడిన బలై పోయారు.ఈ కార్యక్రమంలో గేయరచయిత దేవరకొండ శ్రీనివాస్, గాయకులు చిట్టి బాబు భరత్ కుమార్,హనీఫ్ ము ఏ. నవదీప్ తేజ, సాత్ విక్, వి. చైతన్య, దాసరి. అంకయ్య, చింతా. వాసు తదితరులు పాల్గొన్నారు.

## సాగునీరు అందించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలి





**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు, ఆగస్టు 10**

జిల్లాలో నీటి పంపిణీ వ్యవస్థను మెరుగుపరచి రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించేందుకు అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం నగరంలోని జిల్లాపరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతి, సాగునీటి కాలువల స్థితిగతులపై సోమశిల, తెలుగుగంగ, కండలేరు ప్రాజెక్టుల ఇంజనీరింగ్ అధికారులతో మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, పొంగూరు నారాయణ , కలెక్టర్ ఆనంద్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ సోమశిల జలాశయం రక్షణ కోసం చేపడుతున్న పనులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సూచించారు. ప్రధానంగా గేట్ల రోప్స్, హెడ్‌రెగ్యులేటరీ పనుల మంజూరుకు సంబంధించి మంత్రులు ఆనం రామనారాయణరెడ్డి, నారాయణ నీటిపారుదలశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఇరిగేషన్, ఆర్థికశాఖ కార్యదర్శులతో ప్రత్యేకంగా ఫోన్‌లో మాట్లాడి త్వరగా అనుమతులు ఇప్పించాలని కోరారు. సోమశిలకు నీళ్లు వచ్చేలోగా అప్రాన్ పనులు పూర్తి చేసేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధపెట్టి కాంట్రాక్టర్ చేత పనులు వేగం చేయించాలని సూచించారు. సోమశిల అభివృద్ధి పనులకు సరిపడ ఇసుకను ముందుగానే సిద్ధం చేసుకుని స్టాక్ పాయింట్‌లో అందుబాటులో వుంచుకోవాలని ఆదేశించారు. 18వేల మెట్రిక్ టన్నుల ఇసుక అవసరం కాగా, ఇందుకు కలెక్టర్ అనుమతి కూడా ఇచ్చారని, ఈమేరకు ఇసుకను సోమశిలకు తరలించి స్టాక్‌పాయింట్‌లో సిద్ధం చేసుకోవాలన్నారు. అలాగే పంటకాలువల్లో పూడికతీత, గుర్రపుడెక్క తొలగింపు పనులకు సంబంధించి ప్రభుత్వం నుంచి అనుమతులు రాగానే పనులు మొదలుపెట్టి రైతాంగానికి సాఫీగా సాగునీరందించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఇంకా ఏమైనా మిగిలిన పనులను కూడా గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. నెలరోజుల లక్ష్యం పెట్టుకుని పూడికతీత పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ఈసారి జిల్లా రైతాంగానికి పుష్కలంగా సాగునీరు అందించేందుకు పక్కాగా నీటి పంపిణీ వ్యవస్థను పక్కాగా అమలుచేయాలని అధికారులకు మంత్రులు దిశానిర్దేశం చేశారు. జిల్లా కలెక్టర్ ఆనంద్ మాట్లాడుతూ గతంలో పెన్నానదికి ఐదులక్షల క్యూసెక్కులకు పైగా వరద వచ్చిందని, ఆ సమయంలో చాలాచోట్ల పెన్నానది కట్టలు దెబ్బతిన్నాయని, వాటిని గుర్తించి కట్టలను ఇసుక బస్తాలు, ఇతర ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో పూడ్చాలని అధికారులను ఆదేశించారు. నెలరోజుల్లోగా పెన్నానది కట్టకు పడిన గండ్లు పూడ్చాలని సూచించారు. ఈ సమావేశంలో కావలి, కందుకూరు, వెంకటగిరి ఎమ్మెల్యేలు కృష్ణారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, కురుగొండ్ల రామకృష్ణ, సోమశిల, కండలేరు జలాశయాలు, ఇరిగేషన్ ఎస్‌ఈలు ఎం.వి.రమణారెడ్డి, బి.వి.రమణారెడ్డి, కృష్ణమోహన్, డిప్యూటీ కలెక్టర్లు ప్రేమ్‌కుమార్, చిన్నఓబులేసు, డిఎఫ్‌వో చంద్రశేఖర్, ఆత్మకూరు ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ గ్రావెల్ త్రవ్వకాలు అరికట్టండి సారూ....

### కొండి కందుకూరు గ్రామస్తుల వేడుకోలు







**కందుకూరు పెన్ పవర్, ఆగస్టు 10**

మండలం లోని కొండికందుకూరు గ్రామంలో పలువురు గ్రావెల్ అక్రమ దారులు యదేచ్ఛగా గ్రావెల్ ను అక్రమంగా తరలిస్తున్నారు. చెరువులో జెసిబి పెట్టి పదుల సంఖ్యలో ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న ఇరిగేషన్ కి సంబంధించిన అధికారులకు వాట్సాప్ ద్వారా సంబంధిత ఫోటోలను పంపించిన చోద్యం చూస్తున్నారు. ఎన్నిసార్లు ఫోన్లు చేసిన లిఫ్ట్ చేయకుండా అక్రమంగా మట్టిని తరలిస్తున్న నాయకులకు అండగా నిలుస్తున్నారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మట్టిని తరలించవద్దంటూ గ్రామస్తులు చెబుతున్న గ్రావెల్ అక్రమ దారులు లెక్కచేయడం లేదు. అక్రమ గ్రావెల్ తరలింపు గురించి అధికారులకు ఫోన్లు ద్వారా సమాచారం అందించిన అధికారులు పట్టించుకోవటం లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమంగా మట్టిని తవ్వుతున్న జెసిబి, ట్రాక్టర్లను, అక్రమంగా గ్రావెల్ త్రవ్వకాలు చేపడుతున్న వ్యక్తులపై కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని కొండి కందుకూరు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# గ్రామస్థాయి నుంచి సీపీఐని బలోపేతం చేద్దాం

**రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలుపు**

**ఎర్రజెండా ఎప్పటికీ పేదల పక్షమే.. గుజ్జుల ఈశ్వరయ్య**

**నిరంతరం పాలకవర్గంతో సీపీఐ పోరాటం : జంగాల అజయ్‌కుమార్**






**పెన్ పవర్ స్టాఫ్ రిపోర్టర్ బాపట్ల ఆగస్టు 10 :**

సీపీఐ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేద్దామని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ పిలుపునిచ్చారు. బాపట్ల అంబేద్కర్ భవన్‌లో శనివారం సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ అధ్యక్షతన సీపీఐ జిల్లా సర్వసభ్య సమావేశం జరిగింది. తొలుత మహమ్మద్ ముస్తాఫా సంతాప తీర్మానం ప్రవేశ పెట్టారు. సీపీఐ పార్టీ తరుపున అనేక పోరాటాలు చేసి మృతి చెందిన విప్లవ వీరులకు మౌనంగా పాటించి సంతాపం తెలిపారు. జాతీయ ఏఐటీయూసీ నాయకులు, జాతీయ రైతు సంఘం నాయకులు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అతుల్‌కుమార్‌అంజన్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సీపీఐ పార్టీ ఇంచార్జి డీఎస్ రామచంద్రరావుల మృతికి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో జల్లి విల్సన్ మాట్లాడుతూ ఎర్ర జెండా పేద ప్రజల తరుపున పోరాటం చేస్తుందని జెండా గొప్పతనాన్ని గ్రామస్థాయిలో వివరించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బాపట్ల జిల్లాలో ప్రజలు ఎదుర్కోంటున్న సమస్యలపై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ కార్మిక, కర్షక, విధ్యార్థి, యువజన, మహిళా సంఘాలను బలోపేతం చేసి ప్రజా పోరాటాలే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వాలంటీరు వ్యవస్థను తొలగించారని పేద ప్రజలకు చేరువై ఎర్రజెండా పట్టుకుని పనిచేయాలని సూచించారు. భారత రాజ్యాంగాన్ని మార్చివేస్తానని చెప్పిన మోడీకి దేశ ప్రజలు ఓట్లతో గట్టిగా బుద్ది చెప్పారని బీజేపీ స్వంతంగా ప్రభుత్వం ఏర్పాటు చేయలేక చంద్రబాబు నితీష్‌కుమార్‌పై ఆధారపడి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాముడు సైతం బీజేపీకి ఆశీస్సులు అందించలేదని అందుకే అయోధ్యలో బీజేపీని ఓటమి చెందిందన్నారు. తమిళనాడులో స్టాలిన్ బీజేపీకి వ్యతిరేఖంగా ఉన్న పార్టీలన్నీ ఏకమో మోడీని సున్నా సీట్లకే పరిమితం చేశారన్నారు. కేరళలో ఎన్నడు లేని విధంగా బీజేపీ ఒకస్థానం గెలుచుకుందని ప్రజాస్వామ్యానికి ప్రమాదం అన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి బీజేపీతో అంటగాకకుండా ఉంటే ఆయన అమలు చేసిన సంక్షేమ పథకాలకు ప్రజలు గెలిపించే వారని బీజేపీతో పొత్తు వల్ల వైసీపీ ఓటమి చెందిందన్నారు. చంద్రబాబు పవన్‌కళ్యాణ్ కలవటం వలన వైసీపీ వ్యతిరేఖ ఓట్లు చీలకుండా అధికారంలోకి కూటమి వచ్చారన్నారు. వైసీపీకి ప్రజలు 151 సీట్లు ఇస్తే జగన్ రాజకీయ కక్షతో ద్వేషంతో చేజేతులా అధికారం కోల్పోయారన్నారు. చంద్రబాబునాయుడు అమలు కాని ఆచరణ సాధ్యం కానీ వాగ్దానాలు ఇచ్చారని తప్పక నెరవేర్చాలని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణానికి గతంలో మోడీ ఇచ్చిన నీళ్లు మట్టి కాకుండా నిధులు తీసుకురావాలని హితవు పలికారు.

%తత% గ్రామస్థాయి నుంచి సీపీఐని బలోపేతం చేసి అందరిని భాగస్వాములను చేస్తూ అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికిపై ఉందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గుజ్జుల ఈశ్వరయ్య తెలిపారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్కరూ ప్రజాపోరాటాలు చేస్తూ ముందుకు సాగాలన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ సంక్షేమమే తప్ప అభివృద్ధిపై ఏనాడు ధ్యాస పెట్టలేదన్నారు. పారిశ్రామికంగా వ్యవసాయ రంగాలను పట్టించుకోలేదన్నారు. నేను డబ్బులు ఇచ్చా బటన్ నొక్కా నాకు ఓట్లు వేస్తారనే భ్రమలో ఉన్న జగన్‌కు ప్రజలు ఊహించని విధంగా తీర్పు ఇచ్చారన్నారు. సీపీఐ పార్టీ గత ఎన్నికల్లో 8 అసెంబ్లీ ఒక పార్లమెంట్ స్థానానికి పోటీ చేసిందన్నారు. కానీ నేటి కాలంలో రాజకీయాలు కల్మషం అయ్యాయని పెట్టుబడిదారులు, కార్పోరేట్ అధిపతులు, కులం, మతం, ధనం, ప్రాంతం వర్గాలుగా రాజకీయాల్లోకి ప్రవేశించి అనైక్యత సృష్టిస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు, నిరుద్యోగులకు, వ్యవసాయ కార్మికులకు, ఉద్యోగులకు, విధ్యార్ధులకు ఏ సమస్య వచ్చినా సీపీఐ పార్టీ ఎర్రజెండా పట్టుకుని ముందుండి పోరాటాలు చేస్తుందన్నారు. పార్లమెంట్‌కు ఎన్నికైన సభ్యులు 90 శాతం మంది అత్యంత ధనికులు మాత్రమే ఉన్నారన్నారు. చట్టసభల్లో ఎర్రజెండా తరుపున ఎవరూ లేకున్నా ప్రజాక్షేత్రంలో ఉంటుందన్నారు. ఎర్రజెండాకు చావు లేదని ప్రజలకు హక్కులు కావాలన్నా, రాజ్యాంగం నిలబడాలన్నా, దేశం అభివృద్ధి చెందాలన్నా పేద ప్రజలు ఉన్నంత కాలం, పెట్టుబడి వర్గాల దోపిడి కొనసాగినంతకాలం ఎర్రజెండా ఎగురుతూ పేదల పక్షాన నిలబడుతూనే ఉంటుందన్నారు. రాష్ట్ర రాజదాని అమరావతిలోనే ఉండాలని తొలుత తీర్మాం చేసింది సీపీఐ మాత్రమే అన్నారు. భారత రాజ్యంగం కల్పించిన హక్కులను కాలరాసేందుకు మోడీ కుట్రపన్నారని ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పు చెంపపెట్టులా ఉందన్నారు. ప్రభుత్వ సంస్థలను ప్రవేటీకరణ చేస్తూ దేశ ప్రజల సందను కార్పోరేట్ శక్తులకు దోచిపెడుతున్నారని దుయ్యబట్టారు. మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి పేదప్రజలు సామాన్యులు అన్నీ విధాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. దేశంలో 700 మంది బడాబాబులకు 43 లక్షల కోట్లు రుణాలు ఇచ్చారే కానీ దేశ సందపను సృష్టించే రైతులకు కార్మిక కర్షక వర్గాలకు లక్ష రుణం కూడా ఇవ్వలేకపోయారన్నారు. మోడీ బడాబాబులకు చెందిన 20 లక్షల కోట్ల అప్పు రద్దు చేశారు కానీ రైతు తీసుకున్న లక్ష రూపాయాలకు కూడా రద్దు చేయలేదన్నారు. దేశంలో ఇప్పటి వరకు 14 మంది ప్రధానమంత్రులు చేసిన అప్పు కంటే రెండిరతల అప్పు మోడీ ఒక్కరే చేశారని తెలిపారు. చంద్రబాబు ఎన్డీఏ పల్లికి మోస్తూనే ఉన్నారని ఏనాడు కూడా రాష్ట్ర ప్రయోజనాలు కోసం ఆలోచించిన దాఖలాలు లేవన్నారు. పార్టీ అన్నీ గ్రామాల్లో విస్తరించాలని ప్రజా సంఘాల నిర్మాణం జరగాలని 2026 డిసెంబర్ 26 నాటికి సీపీఐ ఆవిర్భవించి 100 ఏళ్లు పూర్తవుతున్న నేపధ్యంలో పార్టీ చేసిన పోరాటాలు క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలన్నారు.

సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జంగాల అజయ్‌కుమార్ మాట్లాడుతూ నిరంతరం పాలకవర్గంతో, పెట్టుబడిదారులతో ఘర్షణ పడుతూ ప్రజలను మభ్యపెట్టి తమవైపు తిప్పుకుంటున్న పార్టీల కంటే నేటి కాలంలో ఎర్రజెండాను పట్టి కడవరకు కొనసాగుతున్న వారికి జేజేలు పలకాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రజలు ఈ సారి ఎన్డీఏ కూటమికి కాదని ఇండియా కూటమికి అండగా నిలబడ్డారని తెలిపారు. అన్నీవర్గాల ప్రజలు సు:ఖవంతమైన పాలన సాగించాలంటే ఇండియా కూటమితోనే సాధ్యమన్నారు. మోడీ ఆంధ్రాకు ద్రోహం చేస్తూనే ఉన్నారన్నారు. అమరావతి నిర్మాణాకి వచ్చిన మోడీ చెంబుడు నీళ్లు గుప్పెడు మట్టి తెచ్చి చంద్రబాబు మోహంపై కోట్టారన్నారు. దేశంలో మనువాదాన్ని ప్రవేశపెట్టాలనే లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఒక పక్క దేశభక్తు అంటూ మరోపక్క దాడులు విద్వాంసాలకు పాల్పడుతున్నారని తెలిపారు. మొన్నటి వరకు జగన్ మోడీ భజన చేస్తే నేడు చంద్రబాబు అదే భజన కొనసాగిస్తున్నారన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్నాయని వైసీపీ ప్రభుత్వంలో జరిగిన దాడులు విధ్వాంసాలు టీడీపీ ప్రభుత్వంలో జరుగుతున్నాయి. చంద్రబాబుకు ధైర్యం ఉంటే ప్రత్యేక హోదా, పోలవరం ఇవ్వకుంటే మద్దత్తు విరమించుకుంటా అని చెప్పగలవా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు జేబీ శ్రీధర్, బత్తుల శామ్యూల్, తుమ్మల పుర్ణచంద్రశేఖర్, మల్లెల ఏసేబు, ముత్తిరెడ్డి శ్రీనివాసరావు, సైకం రాజశేఖర్, కేఎల్‌డి ప్రసాద్, నంబూరి సత్యం, కాలేషాగారి ఖాధర్‌బాషా,మేడా వెంకటరావు , మేకల రమణయ్య, వల్లెపు నరసింహం, జె.రత్నకుమారి, సన్నమూరి శ్రీనివాసరావు,అద్దంకి నాగేశ్వరరావు, మామిడిబత్తుల అశోక్, కోటి దాసు, గెల్లా నాగరాజు, చీదర్ల కొండయ్య, గర్నెపూడి రాములు,ముత్తిరెడ్డి నాగేశ్వరరావు, గెల్లా ఆరోను,అంజి తదితరులున్నారు.

# గోశాలకు దాతలు ముందుకు రావాలి..

**శ్రీ గుంటి గంగ భవాని గో సంరక్షణ ట్రస్ట్ వ్యవస్థాపకులు ముత్తుకూరి శ్రీనివాసులు...**



**స్టాఫ్ రిపోర్టర్,పెన్ పవర్,ఒంగోలు, ఆగస్టు,10**

శ్రీ గుంటి గంగ భవాని గో సంరక్షణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా తాళ్లూరు మండలం శ్రీ గుండిగంగా క్షేత్రం లో నిర్మించుకోబోయే గోసాలకు దాతలు ముందుకు రావాలని గో సంరక్షణ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు ముత్తుకూరి శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా ముత్తుకూరి శ్రీనివాసులు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుండి శ్రీశైలం లోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి గోశాలలో సేవ చేశానని చెప్పారు.అయితే శ్రీ గుంటి గంగ భవాని క్షేత్ర సమీపంలో నిర్మించబోయే గోసాలకు దాతలు ముందుకు రావాలని ఆయన కోరారు. తల్లి తర్వాత మన తల్లి గోమాత అని గోవులను సంరక్షణ బాధ్యత ప్రతి ఒక్క హిందువుపై ఉందని అభిప్రాయపడ్డారు. హిందువులు ఆరాధ్య దైవంగా భావించుకునే గోసంతతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని అన్నారు.హిందువులకు సంబంధించిన ప్రతి ఒక్క శుభకార్యాలకు ముందుగా గోవుకు నమస్కరించి ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.ఉత్తరాది రాష్ట్రాలలో గో సంరక్షణ కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపడుతుందని మన రాష్ట్రంలో కూడా ప్రభుత్వం ప్రోత్సహించవలసిన అవసరం ఉందని తెలిపారు.అలానే ప్రకాశం జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు గోసంరక్షణ శాలకు అవసరమైన స్థలాన్ని అందించాలని కోరారు.నిర్మించబోతున్న గోశాలకు దాతలు ముందుకు రావాలని కోరారు. మా వివరాలు "శ్రీ గుంటిగంగ భవాని గో సంరక్షణ".. అకౌంట్ నెంబర్ 1200 29745195 కెనరా బ్యాంక్ (ifsc:no) CNRB0013640 నెంబర్కు సహాయాలు అందజేయాలని అలానే ఫోన్ పే,గూగుల్ పే, పేటీఎం, చేయాలనుకునేవారు 938195 3248 నెంబర్ కు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

# ఈతకు వెళ్లి ఇద్దరి విద్యార్థులు మృతి








**పెన్ పవర్ పామూరు ఆగస్టు 10**

పట్టణం లోని డివి పాలెం దగ్గర వాగు సమీపము నందు ఇసిక, మట్టి అక్రమార్కులు తీసిన గుంతలు ఇటీవల కురిసిన వర్షాలకు ఆ గోతులు నిండాయి. నీటితో నిండి ఉండటాన్ని చూసిన విద్యార్థులు రెండు రోజులు పాఠశాలలకు సెలవులు రావడంతో సరదాగా అందులో ఈత కొట్టేందుకు దిగారు. లోతు ఎక్కువగా ఉండటం చేత విద్యార్థులు మృతి చెందారు. సమీప ప్రాంతాల్లో వారు గమనించి పోలీసులకు సమాచారం ఇవ్వటంతో సంఘటన స్థలానికి చేరిన పోలీసులు మృతి చెందిన విద్యార్థులను గజ ఈతగాళ్ల సహాయంతో బయటకు తీశారు.వివరాల్లోకి వెళితే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు పసుపులేటి గౌతం (18) తండ్రి వెంకటేశ్వర్లు, పసుపులేటి చరణ్ (17) తండ్రి నారాయణ మృతి చెందిన ఇద్దరు విద్యార్థులను పోస్టుమార్ట తరలించారు.

# పెనుమర్రు పంచాయతీ చెరువు రూ 9 లక్షలకు వేలం

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 10**

వేమూరు మండలం పెనుమర్రు గ్రామపంచాయతీ చేపల చెరువు రూ 9 లక్షల25 వేలకు వేలం పాట జరిగిందని గ్రామ సెక్రటరీ ఎన్ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం జరిగిన బహిరంగ వేలం పాటలో పలువురు పాటదారులు పాల్గొనగా మండల కేంద్రమైన అమృతలూరు గ్రామానికి చెందిన కూరపాటి శోభారాణి అధిక పాటతో చెరువు దక్కించుకుందన్నారు. గ్రామానికి చెందిన ఊర చెరువు రెండు సంవత్సరాలకు వేలంపాట జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొక్కిలిగడ్డ సుమతి,ఉపసర్పంచ్ ఇ.వి.రాజు,మన్నే వేణుగోపాలకృష్ణ, గ్రామపంచాయతీ సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.





# మాలకొండలో శ్రావణ శోభ

**వలేటివారిపాలెం పెన్ పవర్ ఆగష్టు 10**

అయ్యావారిపల్లి పంచాయతీలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నృసింహస్వామి వారి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శ్రావణ మాసం ప్రారంభం కావడం , మొదటి శనివారం కావడంతో వేలాది మంది భక్తులు స్వామి వారిని దర్శించుకునేందుకు తరలివచ్చారు . భక్తులు అధిక సంఖ్యలో రావడం తో మాలకొండలో సందడి వాతావరణం నెలకొంది. భక్తులు నుండి వివిధ రూపాల ద్వారా రూ 12,44,608 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి కేబి శ్రీనివాసరావు తెలిపారు. 4,665మంది భక్తులు స్వామి వారిని ప్రత్యేక దర్శనం ద్వారా దర్శించుకున్నారు . లడ్డు ప్రసాదం ద్వారా 2,08,555 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్, నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# దాసరికి జిల్లా అధ్యక్షుని అభినందనలు



**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 10**

జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిలుపునందుకుని తన పరిధిలో క్రియాశీల సభ్యత్వాలను చేర్పించడంలో అధికంగా కృషి చేసిన పెరవల్లి పాలెం గ్రామ అధ్యక్షులు దాసరి రమేష్ ను జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అభినందించినట్లు వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వూసా రాజేష్ తెలిపారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ 500ష క్రియాసీలక సభ్యత్వం చేర్పించిన కారణంగా ఉమ్మడి గుంటూరు జిల్లా అధ్యక్షుడు శ్రీ గాదె వెంకటేశ్వర రావు చేతుల మీదుగా పెరవలి పాలెం గ్రామ అధ్యక్షుడు శ్రీ దాసరి రమేష్ కు జ్ఞాపిక అందచేయటం జరిగిందన్నారు.దీనికి వేమూరు నియోజకవర్గ అధికార ప్రతినిధి దాసరి రంగా అభినందనలు తె లియ చేయటం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో మండురు గ్రామ అధ్యక్షులు యసం జగదీష్ మరియు పలువురు జనసేన నాయకులు,కార్య కర్తలు,జన సైనికులు, వీర మహిళలు అభినందనలు తెలియచేయంటం జరిగింది.

# అభ్యంతరకరమైన పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి

**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

గిద్దలూరులో ఏపీ సీఎం నారా చంద్రబాబునాయుడు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శు స్థానిక టిడిపి నాయకులు కార్యకర్తలు గిద్దలూరు అర్బన్ సీఐ సోమయ్యకు ఫిర్యాదు చేశారు. స్వీటీ గిద్దలూరు నియోజకవర్గం అనే ఫేస్ బుక్ పేజీలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ను అవమానిస్తూ సోషల్ మీడిస్టులు పోస్ట్ చేశారు. పోలీసులు ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టారు.




# విద్యా వనంలో మెరిసిన కుసుమం సాహితీ రాయల్

**పోటీ పరీక్షల్లో దక్కిన అరుదైన గౌరవం -సాహితీ రాయల్ కు ప్రముఖుల ప్రశంసల జల్లు**





**పొదిలి, పెన్ పవర్ ఆగస్టు 10**

విద్యావనంలో పొదిలికి చెందిన విద్యార్థిని కుసుమం లా మెరిసింది ఇటీవల జరిగిన గ్రాడ్యుయేషన్ మేనేజ్మెంట్ అడ్మిషన్ టెస్ట్ లో బెల్లంకొండ విద్యాసంస్థల అధినేతలు బెల్లంకొండ శ్రీనివాసరావు, విజయలక్ష్మిల ఏకైక కుమార్తె బెల్లంకొండ సాహితీ రాయల్ 99 శాతం మార్కులు సాధించి తన సత్తా చాటింది ఆ పోటీ పరీక్షల్లో 800 మార్కులకు గాను 760 మార్కులు సాధించి సాహితీ రాయల్ రికార్డు సృష్టించింది పోటీ పరీక్షల్లో అత్యధిక శాతం మార్కులు సాధించిన సాహితీ రాయల్ కు ప్రఖ్యాతిగాంచిన ఆక్స్ ఫర్డ్, హార్వర్డ్, పెన్సిల్వేనియా, కేంబ్రిడ్జి, లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్, టాన్ ఫోర్డ్ స్కూల్ ఆఫ్ బిజినెస్ తదితర వాటితోపాటు భారతదేశంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాల్లో కూడా సాహితీ రాయల్ కు సీటు లభించే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి ఈ సందర్భాన్ని పునస్కరించుకొని ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసరెడ్డి, మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, బిట్స్ ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నారపు శెట్టి నాయుడు, బిట్స్ డైరెక్టర్ మద్దుల శ్రీనివాసులు, బిట్స్ బిఈడి కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులు, మాజీ ఎంపీటీసీ డాక్టర్ సయ్యద్ ఇమాంస బిట్స్ కళాశాల ఉపన్యాసకులు ఝాన్సీ ప్రియా నాయుడు తో పాటు పలువురు సాహితీరాయలను ప్రత్యేకంగా అభినందించి, ఆశీర్వదించారు.

# సూపర్ 6 పథకాల అమలు ఎప్పుడు

# తల్లికి వందనం పథకానికి మళ్ళీ వెన్నుపోటు






**దర్శి,పెన్ పవర్ ఆగస్టు 10:**

డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి షేక్ సైదా సూపర్ 6 పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి,షేక్ సైధాలు ప్రశ్నించారు.శనివారం దర్శి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఈసారి ఎన్నికల్లో టిడిపి కూటమి అధికారం లోకి వచ్చేటందుకు సూపర్ 6 పథకాలు ప్రధాన కారణం అన్నారు.టిడిపి కూటమి అధికారంలోకి వచ్చి2నెలలు కావచ్చింది.ఈ 6 పథకాలలో ఒక్క సామాజిక పథకం మాత్రమే అమలు అయింది.మిగతా 5 పథకాలు అమలు కాలేదు.అవి నిరుద్యోగ యువతకు నెలకు రు 3వేల నిరుద్యోగ భృతి. తల్లికి వందనం పథకం క్రింద స్కూలుకు వెళ్ళే ప్రతి విద్యార్థికి ఏడాదికి రూ 15,000లు. .ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20,000 ఆర్థిక సాయం.ప్రతి మహిళకునెలకు రూ.1500(19సంవత్సరాల నుంచి 59 సంవత్సరం వరకు) ప్రతి ఇంటికీ ఏడాదికిఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. 5.బిసి,ఎస్సీ,ఎస్టీ,ముస్లిం మైనారిటీలకు 50 ఏళ్లకే ఫించన్. ఈ 5 పథకాలు అమలు కాలేదు. తల్లికి వందనం పథకానికి సంబంధించి ప్రభుత్వం పదేపదే మాట తప్పుతోంది.స్కూలుకు వెళ్లే ప్రతి విద్యార్థికి అని మ్యానిఫెస్టోలో పేర్కొంది. జూలై 9న విడుదల చేసిన జీవో29 లో విద్యార్థి బదులు తల్లి అని పేర్కొంది..దీనిపై విమర్శలు రాగానే పొరపాటు జరిగింది.ప్రతి విద్యార్థికి ఇస్తామని ప్రభుత్వం చెప్పింది.ఇప్పుడేమో వచ్చే విద్యా సంవత్సరం నుండి అమలు చేస్తామని చెబుతోంది.ఇది మోసం. మాట తప్పడం అని తులసి రెడ్డి, సైథా ధ్వజమెత్తారు. తల్లికి వందనం పథకాన్ని ఈ విద్యా సంవత్సరం నుండే అమలు చెయ్యాలని,మిగతా పథకాలను ఎప్పటినుండి అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని తులసి రెడ్డి, సైద డిమాండ్ చేశారు. మీడియా సమావేశం లో జిల్లా కిసాన్ సెల్ నాయకులు గాలి వెంకట్రామిరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బాబు, గోరంట్ల కోటేశ్వరరావు, ముల్లా జిలాని, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రెహనాబాను. షేక్ మస్తాన్ వలి, కాంగ్రెస్ నేతలు శ్రీయుతులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న,సుబ్బరాయుడు,వినయ్, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు, చీరాల ఎమ్మెల్యే కొండయ్య ఘనస్వాగతం







**చీరాల, ఆగస్టు10, పెన్ పవర్**

కారంచేడు లో జరిగే కార్యక్రమా నికి హాజరయ్యేందుకు వెళ్తూ, చీరాలలో రైలు దిగిన, భారత మాజీ ఉప రాష్ట్రపతి ముప్పవ రపు వెంకయ్య నాయుడు కు, చీరాల రైల్వే స్టేషన్ నందు, చీ రాల నియోజకవర్గ శాసనస భ్యులు మద్దులూరి మాల కొం డయ్య ఘన స్వాగతం పలికా రు.ఎమ్మెల్యే కొండయ్య తో పా టు, మాజీ మంత్రి కామినేని శ్రీని వాస్, టీడీపీ, బిజెపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్త లు అభిమానులు పెద్ద సంఖ్య లో హాజరయ్యారు.

## ఆనంను మర్యాదపూర్వకంగా కలిసిన బైరెడ్డి, దారపనేని



**పెన్ పవర్ పామూరు ఆగస్టు 10**

ఆంధ్ర రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి వర్యులు ఆనం రామనారాయణ రెడ్డిని శనివారం ఉదయం అమరావతి లోని క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్, పామూరు సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి పట్టు వస్త్రంతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా బైరెడ్డి, దారపనేని మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఆనం రామనారాయణ రెడ్డి రోడ్లు, భవనాలు శాఖ మంత్రివర్యులుగా, పర్యాటక శాఖ మంత్రివర్యులుగా, ఆర్థిక శాఖ మంత్రివర్యులుగా రాష్ట్రానికి విశిష్ట సేవలందించారని, రాష్ట్ర విభజన తరువాత దేవాదాయ శాఖ మంత్రివర్యులుగా బాధ్యతలు చేపట్టారని, నెల్లూరు జిల్లాలో క్రియాశీలక రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకున్న మకుటం లేని మహారాజు ఆనం రామనారాయణ రెడ్డి అని దారపనేని చంద్రశేఖర్, బైరెడ్డి జయరామిరెడ్డి కొనియాడారు.

## మాజీ ఎమ్మెల్యే కంభంను కలిసిన విధ్యకమిటి చైర్మన్ సింగవరపు సురేంద్ర రెడ్డి..!

**ఉదయగిరి, పెన్ పవర్ ఆగస్టు 10**

ఉదయగిరి నియోజకవర్గ పరిధిలోని దుత్తలూరు మండలం ఏపీ మోడల్ స్కూల్ విధ్యకమిటి చైర్మన్ గా ఎన్నికైన సింగవరపు సురేంద్ర రెడ్డి టీడీపీ ఉపాధ్యక్షులు,ఉదయగిరి మాజీ శాసనసభ్యులు కంభం విజయరామిరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ సందర్భంగా వారు కంభం విజయరామిరెడ్డి ని సన్మానించారు. పాఠశాల అభివృద్ధి కి సహకరించాలని విజయరామిరెడ్డి ని కోరారు. విజయరామిరెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కి అన్నివిధాల సహకరిస్తామని తెలిపారు నూతనంగా ఎన్నికైన సురేంద్ర రెడ్డిని మరియు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు కో ఆప్షన్ సభ్యులు ఉండేల గురవారెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ చైర్మన్ సింగవరపు సురేంద్ర రెడ్డి, కమిటీ సభ్యులు ఎద్దుల రవికుమార్ మరియు ఎర్రగుంట్ల రవి కుమార్,తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్న యారవ శ్రీనివాసులు

**పెన్ పవర్ పామూరు ఆగస్టు 10**

నెల్లూరు జిల్లా వరికుంటపాడు గ్రామం నందు వెలసి ఉన్న వైభవంగా పూజలు అందుకుంటున్న శ్రీ వెంకటేశ్వర దేవస్థానం ఆలయంలో నందు శనివారం అన్న వితరణ కార్యక్రమం యారవా శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించినారు. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ వెంకటేశ్వర స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ యారవ శ్రీనివాసులకు శాల్వా కప్పి స్వామివారి చిత్రపటాన్ని వారికి అందించి ఘనంగా సత్కరించారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇర్రి కోటిరెడ్డి ,ఉప్పలపాటి హరిబాబు, గుత్తి రాజా, నర్సింగ్ సాంబయ్య, పిడుగు శీను, మెంటా నరసింహారావు, తుపాకుల అంజిరెడ్డి, రసూల్, చిన్న





హజరత్, మితికల నారాయణ, బండ్ల నారాయణ, స్వయంకృషి నాయబ్ రసూల్, గుత్తి మహేష్, ఎమ్మార్పీఎస్ శేషం మోసే, భక్తులు తదితరులు

## శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి సేవలో ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ జయలక్ష్మి





**పెన్ పవర్ - శ్రీ కాళహస్తి.ఆగష్టు 10**

ప్రముఖ పుణ్యక్షేత్రం దక్షిణ కాశీ అయిన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి రాష్ట్ర చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ కమిషనర్ జయలక్ష్మి ఐ.ఏ.ఎస్ కుటుంబ సభ్యులతో స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. వీరికి దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్.వి.ఎస్.ఎన్ మూర్తి స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి రుద్రాభిషేకం సేవలో పాల్గొన్నారు. అనంతరం రాహుకాల సమయంలో ప్రత్యేక రాహు-కేతు పూజ నిర్వహించికుని శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. దర్శన అనంతరం శ్రీమృత్యుంజయ స్వామి సన్నిధానం వద్ద దేవస్థానం కార్యనిర్వణాధికారి ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి శేషవస్త్రంతో సత్కరించి శ్రీ జ్ఞానప్రసూనాంబ సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలను చిత్రపటాన్ని కమిషనర్ జయలక్ష్మి కి అందజేశారు. వేదపండితుల ప్రత్యేక వేద ఆశ్వీరచనం అందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్,సూపర్డెంట్ నాగభూషణం యాదవ్ టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి యాదవ్ మరియు ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## లొక్కు శరత్ బాబుకు డాక్టరేట్ అవార్డు ప్రధానం

*దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు శరత్ బాబుకు అరుదైన గౌరవం*

*జర్మనీ ఇంటర్నేషనల్ స్పేస్ యూనివర్సిటీ ప్రకటించిన డాక్టరేట్ అవార్డు*

*పాట్నాలో జరిగిన కార్యక్రమంలో డాక్టరేట్ అవార్డు అందుకున్న శరత్ బాబు*

*కొమరోలు మండలానికి గర్వకారణం అంటున్నా పలువురు సంఘసంస్కర్తలు*




**కొమరోలు పెన్ పవర్ ఆగస్టు 10**

కొమరోలు మండలం బాదినేని పల్లి గ్రామానికి చెందిన దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ అధ్యక్షులు లొక్కు శరత్ బాబుకు జర్మనీ ఇంటర్నేషనల్ స్పేస్ యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసి అభినందించింది. శరత్ బాబు గత 13 సంవత్సరాల క్రితం తన మేనకోడలి పేరుతో దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ స్థాపించారు. అప్పటినుంచి తన తోటి మిత్ర బృందంతో కలిసి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. పేదలకు నిత్యవసర వస్తువులు పంపిణీ, ఆర్థిక సహాయం, వికలాంగులకు ట్రై సైకిల్స్ , బ్యాటరీ సైకిల్ పంపిణీ, ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న పేదలకు కిరాణా షాపులు ఏర్పాటు, వృద్ధులకు నిత్యవసర వస్తువులు ,దుస్తులు పంపిణీ, అనాధ పిల్లలకు సొంత ఇంటి కల సహకారం చేస్తూ పక్క ఇల్లు నిర్మించి ఇవ్వటం, తదితర సేవా కార్యక్రమాలను గత 13 సంవత్సరాలుగా నిర్వహిస్తూ సమాజాభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తున్నారు. అంతేకాక కరోనా సమయంలో ఆహారం అందక ఇబ్బంది పడిన పేదలకు భోజన సౌకర్యం కల్పించి అనేకమందితో ప్రశంసలు ,ఆశీర్వాదాలు అందుకున్నారు. మదర్ తెరిస్సా సూక్తులైన మానవసేవయే మాధవసేవ...ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న..అనే సూక్తులను ఆదర్శంగా చేసుకుని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఏసుప్రభువు సూక్తిని ఆధారంగా చేసుకొని తాను తన తోటి మిత్రులతో కలిసి దివ్య హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్ ను స్థాపించి గత 13 సంవత్సరాలుగా సమాజాభివృద్ధికి తన వంతు కృషి చేస్తున్నానని శరత్ బాబు తెలిపారు. శరత్ బాబు సమాజానికి అందించిన సేవలను గుర్తించిన జర్మనీ ఇంటర్నేషనల్ స్పేస్ యూనివర్సిటీ ఆయనకు డాక్టరేట్ అవార్డు ప్రకటించింది. ఆ మేరకు శనివారం పాట్నాలో జరిగిన కార్యక్రమంలో శరత్ బాబుకు అక్కడి నిర్వాహకులు డాక్టరేట్ అవార్డు ప్రధానం చేసి ఘనంగా సన్మానించి అభినందించారు. తనకు డాక్టర్ అవార్డు లభించడం ఎంతో గర్వంగా ఉందని తన జన్మ సార్థకమైందని, భవిష్యత్తులో తాను ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహించి సమాజ అభివృద్ధికి తన వంతుగా చేయూత అందిస్తానని శరత్ బాబు పేర్కొన్నారు. లొక్కు శరత్ బాబుకు డాక్టర్ లభించడం పట్ల కొమరోలు మండలంలోని పలువురు మేధావులు, సంఘసంస్కర్తలు, విద్యావేత్తలు, ప్రజా ప్రతినిధులు ,బాధినేనిపల్లి గ్రామస్తులు ,దివ్య హెల్పింగ్ హాండ్స్ అరగనైజేషన్ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## అందరి ఆత్మీయ బంధువు పోలుదాసు రామకృష్ణ సామా జిక సేవలు స్ఫూర్తిదాయకం

*అంగ రంగ వైభవంగా పోలు దాసు రామకృష్ణ జన్మదిన మహోత్సవ వేడుకలు*

*సేవభావానికి మరో పేరు పోలుదాసు రామకృష్ణ*

*జన్మదిన సందర్భంగా పలు సామాజిక సేవా కార్యక్రమాలు*

**చీరాల, ఆగస్టు10, పెన్ పవర్**



చీరాలఎన్.ఆర్.అండ్ పి.యం. వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షు నిగా, పలు స్వచ్ఛంద సేవా సం స్థల ప్రతినిధిగా, లెక్కలేనన్ని సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ఇతర సంస్థలకు స్ఫూర్తి కలిగిస్తూ, సేవా భావాని కే మరో పేరుగా పోలుదాసు రామకృష్ణ, అందరికీ ఆత్మీయ బంధువు అని, పలు రంగాల ప్రముఖులు, పలువురు వక్తలు ప్రశంసించారు. చీరాల ఎన్. ఆ ర్. అండ్ పి.యం. హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో, హైస్కూల్ గ్రౌండ్స్ ఆవ రణలో, పోలుదాసు రామకృష్ణ జన్మదిన మహోత్సవ వేడుకల ను, అంగరంగ వైభవంగా నిర్వ హించారు. పోలుదాసు రామ కృష్ణ పుట్టినరోజు సందర్భంగా, పలు సామాజిక సేవా కార్యక్ర మాలు చేపట్టారు. చీరాల ఎన్. ఆర్. అండ్ పి.ఎం. హైస్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, హైస్కూల్ గ్రౌండ్ నందు, నిరంతరం కొనసాగిస్తు న్న సేవా కార్యక్రమాలలో భాగం గా, వాకర్స్ ప్రెసిడెంట్ పోలుదా సు రామకృష్ణ పుట్టినరోజు సం దర్భంగా, గవర్నమెంట్ హాస్పిట ల్ కు వచ్చు రోగులకు, సహాయ కులకు అన్నదానం చేయు నిమి త్తం, వూర మస్తానరావు అండ్ శివరాజకుమారి చారిటబుల్ ట్రస్ట్ కి రూ.2,500/- లు, శ్రీకృష్ణ గోశాలకి, గోవుల ఆహార నిమి త్తం దేవకి సుబ్బారావుకి రూ.1120/- లు అందజేసి, సభ్యు లకు స్వీట్స్ పంపిణీ చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో రై ల్వే స్టేషన్ నందు, మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నా యుడుని, శాలువాతో సత్కరిం చి, బొకే అందజేశారు. కార్యక్ర మంలో వాకర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పోలుదాసు రామకృ ష్ణ, సెక్రటరి చారుగుళ్ళ గురు ప్రసాద్, సుధాకరరావు,టి.బాల గంగాధరరావు, దోగుపర్తి వెంక ట సురేష్, గుర్రం బదిరినాథ్, వలివేటి మురళీకృష్ణ, వీరాంజ నేయులు, శీరాం రమేష్, శ్రీనివా సరావు, నారాయణరావు, వాక ర్స్ అసోసియేషన్ సభ్యులు, ఆ యా రంగాల, సంస్థల ప్రతినిధు లు పాల్గొన్నారు.

## గిద్దలూరు ఎమ్మెల్యేను కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన విద్యా కమిటీ చైర్మన్



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ గా ఎన్నికైన సయ్యద్ రసూల్ పట్టణ టీడీపీ అధ్యక్షులు సయ్యద్ శానేషావలి ఆధ్వర్యంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. విద్యా కమిటీ చైర్మన్ గా అవకాశం కల్పించినందుకు ఆయనకు ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అహమ్మద్ బాషా, పఠాన్ షాజీద్ ఖాన్, అక్బర్ బాషా, సయ్యద్ మస్తాన్ వలి, ఖాదర్ వలి, నాయబ్, ఖాసీం వలి తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక శక్తుల ఆట కట్టిస్తా

**వేటపాలెం నూతన ఎస్.ఐ. యం.వెంకటేశ్వర్లు**




**వేటపాలెం, ఆగస్టు10,పెన్ పవర్**

శాంతి భద్రతల పరిరక్షణ యే లక్ష్యంగా, ప్రజలకు ఫ్రెండ్లీ పోలిసింగ్ సేవలు అందించట మే ధ్యేయంగా, కృషి చేస్తానని, వేటపాలెం నూతన ఎస్.ఐ.గా బాధ్యతలు స్వీకరించిన యం. వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. వేటపాలెం నూతన ఎస్సైగా ఎం. వెంకటేశ్వర్లు పదవీ బాధ్య తలు స్వీకరించారు.ప్రస్తుతం అ క్కడ ఎస్సైగా విధులు నిర్వ హించిన సురేష్, ఇంకొల్లుకు బదిలీ అయ్యారు.నూతన ఎస్ ఐ.వెంకటేశ్వర్లుకు స్టేషన్ సిబ్బం ది సాదర స్వాగతం పలికి, పుష్పగుచ్ఛాలు అందజేసి, శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. వెంకటే శ్వర్లు మాట్లాడుతూ, వేటపా లెం పరిధిలో అసాంఘికశక్తుల ఆట కట్టించి, నేరాలు జరుగ కుండా తగిన చర్యలు చేపడ తానన్నారు.

## మా ఊరుకు బస్సు నడిపించండి



**ఒంగోలు పెన్ పవర్ ఆగస్టు 10**

అద్దంకి నుండి ఉప్పుగుండూరు ప్రయాణికుల సౌకర్యార్థం నడుస్తున్న ఆర్టీసీ బస్సు కరోనా కారణంగా నిలుపుదల చేయడం జరిగింది.అప్పటి నుండి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ ఉన్న విషయం అందరికీ తెలిసిందే. అద్దంకి,మెదరమెట్ల, రావినూతల,పమిడిపాడు, కండ్లగుంట,ఒమ్మె వరం, ఉప్పుగుండూరు, మార్గంలో రాకపోకలు నిలిపివేయడంతో విద్యార్థులు, ఉద్యోగులు, రోజువారి కూలి పని చేసుకునే వారు, సరైన రవాణామార్గం లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. అద్దంకి ఉప్పుగుండూరు మార్గంలో ఉదయం,సాయంత్రం ఆర్ టి సి బస్సు సర్వీస్ పునరుద్ధరించాలని, కండ్లకుంట, ఒమ్మెవరం, ఉప్పుగుండూరు, గ్రామ ప్రజలు అద్దంకి డిపో మేనేజర్ కు వినతి పత్రం అందించారు.త్వరలోనే ఈ మార్గంలో బస్సులు నడుపుతామని ఆయన తెలిపారు.

# జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలి

### మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

**బ్యూరో పెన్ పవర్, నెల్లూరు ఆగస్టు 10**

జిల్లా పరిషత్ సభ్యులందరూ పార్టీలకతీతంగా పనిచేసి రాష్ట్ర ప్రభుత్వ తోడ్పాటుతో జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి కోరారు.

శనివారం నెల్లూరు జిల్లా ప్రజా పరిషత్ సాధారణ సర్వ సభ్య సమావేశం చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంనకు జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసన మండలి సభ్యులు బల్లి కళ్యాణ్ చక్రవర్తి, పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, శాసనసభ్యులు కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, సోమిరెడ్డి చంద్ర మోహన్ రెడ్డి, వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, డి వి కృష్ణా రెడ్డి, కె రామకృష్ణ తదితరులు హాజరయ్యారు.తొలుత నూతనంగా ఎన్నికై జడ్పీ సమావేశానికి విచ్చేసిన పార్లమెంటు సభ్యులు , శాసనసభ్యులకు చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ పుష్పగుచ్ఛాలతో సాదరంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సమావేశంనుద్దేశించి మంత్రి ఆనం రామ నారాయణ రెడ్డి మాట్లాడుతూ జిల్లా పరిషత్ సమావేశాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులు చొరవతో పాల్గొనాలని, వారి ప్రాంత సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులకు ఇంకా రెండున్నరేళ్ల పదవీకాలం సమయముందని, దానిని సద్వినియోగం చేసుకొని ప్రజలకు మంచి పరిపాలన అందించాలన్నారు. మండల పరిషత్ సమావేశాల్లో ఆయా శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలన్నారు. మండల స్థాయిలో, గ్రామస్థాయిలో జరిగే సమావేశాల ద్వారా సాంకేతికత బదిలీ జరుగుతుందన్నారు. జిల్లాలో 85 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని, అటువంటి రైతుల సమస్యలపై జెడ్పి సమావేశాల్లో ఎలుగెత్తి చాటాల్సిన అవసరం సభ్యులపై ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల కాలంలో జిల్లా లోని సాగునీటి ప్రాజెక్టులకు గ్రహణం పట్టిందని, చిన్నచిన్న రిపేర్లకు సైతం నోచుకోకుండా పూర్తిస్థాయిలో నిర్వహణ కొరవడిందన్నారు. అనేక విధాలుగా రైతాంగం నష్టపోయిందన్నారు. అదేవిధంగా జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టుల ఆయకట్టును స్థిరీకరిస్తామన్నారు. సోమేశ్వరాలయాన్ని దేవాదాయ శాఖ నిధులతో పూర్తి చేస్తామన్నారు. ప్రస్తుతం అనుభవమున్న





ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినందున, వ్యవసాయపరంగా రైతులకు అన్ని విధాలుగా మేలుచేసి ఆదుకుంటామన్నారు. కేవలం రవాణా ఖర్చులు వసూలు చేస్తూ, ఇసుకను పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇసుక ద్వారా వచ్చిన కొద్ది మొత్తమును కూడా స్థానిక సంస్థలకే జమ చేయటం జరుగుతుందన్నారు. అదేవిధంగా సభ్యులు లేవనెత్తినట్లుగా బుచ్చిరెడ్డిపాలెం లోని దేవాలయ భూముల్లో జరిగిన అవకతవకలపై విచారణ నిర్వహిస్తామన్నారు. జెడ్పి సభ్యులందరూ శాసన సభ్యులతో కలసికట్టుగా పనిచేసి తమ తమ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడాలన్నారు. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సభ్యులు లేవనెత్తిన సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. జిల్లాలో ఎటువంటి విత్తనాల కొరత,



యూరియా కొరత లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని, అదేవిధంగా పంట చేతికొచ్చాక అమ్ముకునేందుకు సరైన మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామన్నారు. అదేవిధంగా మండల కేంద్రాల్లో అవసరమైన చోట శీతల గిడ్డంగుల నిర్మాణానికి, హార్టికల్చర్ విభాగంలో కొబ్బరిని జోడించుటకు, జిల్లా రైతులు కొబ్బరి పంట సాగు చేసేవిధంగా తగు ప్రోత్సాహం అందిస్తామన్నారు. జిల్లాలోని వివిధ పంట కాలువల ఆయకట్టును స్థిరీకరించుటకు చర్యలు తీసుకుంటామన్నారు. పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో పెండింగ్ లో ఉన్న జిల్లాకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.

సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ పరంగా సాగు చేస్తున్న పంటల లెక్కలకు, ఈ క్రాప్ లో నమోదు చేస్తున్న పంటల లెక్కలకు వ్యత్యాసముందన్నారు. భూసార పరీక్షలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. రైతులకు సంబంధించి గతంలో చేపట్టిన మోసపూరిత చర్యలు వల్ల చిన్న, సన్నకారు రైతులు నష్టపోయారన్నారు. కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట కృష్ణారెడ్డి మాట్లాడుతూ, రాబోయే వ్యవసాయ సీజన్లో రైతులకు విత్తన కొరత లేకుండా చూడాలని, పండిన పంటను మంచి ధరకు అమ్ముకునేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. మిల్లర్ల పెత్తనాన్ని తగ్గించి, రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని పంట కాలువల ఆయకట్టును నూతనంగా స్థిరీకరించాల్సిన అవశ్యకత ఉందన్నారు.కందుకూరు శాసనసభ్యులు



ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ కందుకూరు ప్రాంత ప్రజల జీవనాడి అయినటువంటి రాళ్లపాడు ప్రాజెక్టుకు సరైన నిర్వహణ లేదని, మైనర్ ఇరిగేషన్ కింద మోపాడు చెరువుకు సైతం నిర్వహణ లేదని, వీటిని పరిరక్షించాల్సిన అవసరం ఉందన్నారు.శాసనమండలి సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లాలో ఇటీవల జరిగిన పాఠశాల విద్యా కమిటీ ఎన్నికల నిర్వహణ, నెల్లూరు నగరంలోని కె ఎన్ ఆర్ పాఠశాలలో ప్రమాదవశాత్తు మరణించిన విద్యార్థి గురించి ప్రశ్నించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో కన్నమ నాయుడు తో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నలమల్లలో వజ్రాల వేట

### తాండపతండాలుగా తరలి వెళుతున్న జనాలు



**గిద్దలూరు పెన్ పవర్ ఆగస్టు 10**

గిద్దలూరు సమీపంలోని నలమల్ల అతవిలో వజ్రాల వేట మొదలైంది. వర్షాలు పడి వాగులు వంకల్లో నీళ్లు పారిపోయిన వెంటనే వజ్రాల వేట మొదలవుతుంది ఈవేట రంగురాళ్ల వెదుకులాటతో ప్రారంభం అవుతుంది 'నలమల్ల అడవి ఘాట్ రోడ్డు శ్రీ సర్వ నరసింహ స్వామి ఆలయసమీపం లో గల వాగులో ఈ వజ్రాల వేట సాగుతుంది ఇక్కడే కాకుండా గాజుల పల్లి సమీపం లో వాగులో కూడా వెతుకులాట జరుగుతుంది. దీనికోసం వందల సంఖ్యలో ప్రజలు వేకువజామున నే బయలుదేరి వెళతారు ఇక్కడి అడవిలో కొండ మీద వెలసిన శ్రీ సర్వనారసింహ స్వామి ఆలయం ఎంతో పురాతనమైన ఆలయం ఈ ఆలయాన్ని పూర్వం రాజులు 'పాలే గాండ్లు నిర్మిచారనే ప్రతీతి నాటి రాజులు నాడు రత్నాలు ' వజ్రాలు ఈప్రాంతంలో ఉంచారనేది ఒక వాదన అయితే నలమల్ల కొండల్లో ఈసంపద అపారంగా ఉందనేది మరో నమ్మిక వర్షాలు కురిసి వాగులు ' వంకలు పారితే నీటి ప్రవాహానికి వజ్రాలు రంగు రాళ్లు కొట్టుకువస్తాయని ప్రజలు ఆశ పడి ఈవాగులో కి తండోపతండాలుగా బయలుదేరి వెళ్లి వాగులో వేటుకుతూ ఉంటారు వీరు వెంట అడ్డ 'లిక్కి లాంటి వ్యవసాయ పనిముట్లను తీసుకెళ్తారు వాటి సహాయంతో వాగులో తవ్వుకుంటూ పోతుంటారు అదృష్టం బాగుంటే ఏదో ఒక రంగురాయి దోర్కకపోతుందా అనే ఆశ ఈ ప్రాంతం లో గతంలో కొందరికి వజ్రాలు 'మరి కొందరికి రంగు రాళ్లు దొరికాయని అంటుంటారు కాకుండా ఈసీజన్లో వీటిని కొనుగోలు చేసే వ్యక్తులు వచ్చి మకాం వేస్తారు కూడా అయితే వజ్రాలు ఎంతమందికి దొరికాయో ఎంత మంది షావుకారు లు అయ్యారో ఆసర్వ నరసింహునికే తెలియాలి 'కానీ వజ్రాల వేట ముమ్మరంగా సాగుతోంది గుంపు గుంపులుగా తవ్వకాలైతే జారుగుతున్నాయి.

## భర్తను హత్య చేయించిన ముద్దాయిలను స్వల్ప వ్యవధిలో అరెస్ట్ చేసిన ప్రకాశం జిల్లా పోలీసులు




**ఒంగోలు టౌన్ పెన్ పవర్ ఆగస్టు 10**

మృతుడు యాదవ కులానికి చెందిన చల్లా వెంకట నరేంద్రబాబు వెంకటేశ్వర్లు,40సం ,ఒంగోలు కేంద్ర ప్రభుత్వ ప్రావిడెంట్ ఫండ్ ఆఫీస్‌లో ఇన్స్పెక్టర్ గా పనిచేస్తు, కాలనీ 3వ లైన్, పొదిలిలో నివాసం ఉంటున్నాడు.పిర్యాది చల్లా వెంకటేశ్వర్లు చిన్న నరసింహం(63 సం) ఫిర్యాదు మేరకు ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ నేతృత్వంలో అతి స్వల్ప సమయంలో ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగింది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 2 ముద్దాయి సుమారు ఒక సం. క్రితము తన కుటుంబముతో పాటు మృతుడు ఇంటికి ఎదురుగా వున్న ఇంటిని అద్దెకు తీసుకొని వుంటునట్లు,తెలిపారు.ఈ క్రమములో 8 నెలల క్రితము మృతుడి కుమారుడు ఆడుకొంటూ ఇంటి ముందు వున్నా డ్రైనేజ్ కాలువలో ప్రమాదవశాత్తు పడిపోగా,అది చూసిన ముద్దాయి కొండ శశికుమార్ ఆ అబ్బాయిని డ్రైనేజీ కాలువ నుండి బయటకు తీసినాడు.ఆరోజు నుండి ముద్దాయి కొండ శశికుమార్ తో మృతుడి భార్య చల్లా లక్ష్మిప్రియ కి పరిచయము ఏర్పడి ఇద్దరు ఫోన్ లో మాట్లాడు కొంటు, సాన్నిహిత్యం ఏర్పచుకొని మృతుడు ఇంటిలో లేని సమయములో ముద్దాయి కొండ శశికుమార్ మృతుడి ఇంటిలోనికి వెళుతూ మృతుని భార్య లక్ష్మి ప్రియతో శారీరకంగా కలుస్తూ వున్నారు. తరువాత కొద్ది రోజులకు లక్ష్మీ ప్రియ ప్రవర్తనలో మార్పు రావడం గమనించిన మృతుడు వారి ఇద్దరి మధ్య ఉన్న అక్రమ సంబంధాన్ని నిర్ధారించుకుని, లక్ష్మీప్రియ మరియు శశికుమార్ లను మందలించి. లక్ష్మీప్రియ కు ఫోన్ ఇవ్వకుండా దూరము పెట్టినాడు. అందువలన వారిఇద్దరికి మాట్లాడుకోవటము ఇబ్బందిగా వుండి శశికుమార్ లక్ష్మి ప్రియకు ఎవరికీ తెలియకుండా లక్ష్మి ప్రియకు మరొక కొత్త కీప్యాడ్ ఫోన్ ఇచ్చి, ఇద్దరు ఫోన్లో ఎక్కువగా మాట్లాడుకుంటూ,వారి సంబంధాన్ని కొనసాగిస్తూ వుండగా,మృతుడు తన భార్య ను గట్టిగా మందలిస్తూ వున్నాడు.అది భరించలేని లక్ష్మి ప్రియ శశికుమార్‌లు మృతుడిని ఎలాగైనా చంపి వారి అక్రమ సంభందానికి అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకొని లక్ష్మి ప్రియ ఇంటిలో బంగారు నగలను శశికుమార్ కు ఇచ్చి వాటిని తాకట్టు పెట్టి వచ్చిన డబ్బులతో మనుషలను ఏర్పాటు చేసి వారి ద్వారా మృతుడిని చంపించాలని పథకం వేసినారు.అందులో భాగముగా తేది 02.08.2024 న శశికుమార్ నెల్లూరు వెళ్లి నలుగురు వ్యక్తులను రూ.2,00,000/- కిరాయి కి మాట్లాడుకొని వారిని అదే రోజు రాత్రి పొదిలి కి తీసుకొని వచ్చి అర్ధరాత్రి మృతుడు నిద్రపోయిన తరువాత వారందరూ మృతుడి ఇంటిలోనికి వెళ్లి నిద్రపోతున్న మృతుని గొంతుకి తాడు బిగించి గట్టిగా లాగి ఉపిరి ఆడకుండా చేసి హత్యచేసి దానిని ఆత్మహత్య గా చూపించాలని వారందరూ కలిసి మృతుడిని వంటగదిలో తాడుతో వేలాడదీశారు. ఏ2నుండి ఏ6 వరకు నిందితులను 09.08.2024న కాటూరివారిపాలెం గ్రామ శివారులో, 1ని 10.08.2024న పొదిలి పట్టణంలోని ఆమె నివాసం వద్ద అరెస్టు చేశారు.. ముద్దాయిల వివరాలు ముద్దాయిలు 1.బొమ్మినేని.చల్లా లక్ష్మి ప్రియ బొమ్మినేని ఏడుకొండలు,చల్లా వెంకట నరేంద్ర బాబు, వయస్సు 26 సంవత్సరాలు, యాదవ కులం, కాలనీ, 3వ లేన్, పొదిలి టౌన్, 2.కొండా శశికుమార్, నరసింహారావు, వయస్సు 24 సంవత్సరాలు, కూలం: మాల కాలనీ, 3వ లైన్, పొదిలి టౌన్. 3.షేక్ నహీద్, నజీర్, వయస్సు 20 సం, కులం:ముస్లిం, నేతాజీ నగర్, వెంకటేశ్వర పురం, నెల్లూరు టౌన్. 4.షేక్ ఫజ్లు, షాహుల్, వయస్సు 19 సం, కులం:ముస్లిం,నేతాజీ నగర్, వెంకటేశ్వర పురం, నెల్లూరు టౌన్. 5.సయ్యద్ సిద్దిక్, జాకీర్, వయస్సు 22 సం, కులం:ముస్లిం, జనార్దన్ రెడ్డి కాలనీ, వెంకటేశ్వరపురం, నెల్లూరు టౌన్. 6.షేక్ ముబారక్, ఇస్మాయిల్, వయస్సు 19 సం, కులం:ముస్లిం మన్సూర్ నగర్, నెల్లూరు టౌన్.గా తెలిపారు. ప్రకాశం జిల్లా ఎస్పీ శ్రీ ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు పొదిలి మల్లికార్జున రావు, పొదిలి ఎస్సై కోటయ్య మరియు సిబ్బంది నేతృత్వంలో ప్రత్యేక టీమును నియమించి నేరం జరిగిన తీరుని బట్టి త్వరితగతిన దర్యాప్తుకు జారీ చేసిన మార్గదర్శకాలు,సలహాలు అనుసరిస్తూ అన్ని కోణాలలో దర్యాప్తు చేసి, మర్డర్ కేసులో ముద్దాయిలను అరెస్ట్ చేశారు. ఈ కేసును స్వల్ప వ్యవధిలోనే ఛేదించడంలో ప్రతిభ కనపరచిన పొదిలి సిఐ మల్లికార్జున రావు, పొదిలి ఎస్సై జి.కోటయ్య, తర్లుపాడు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు, పొదిలి కానిస్టేబుల్ లు కోటేశ్వరరావు, గౌతమ్ కుమార్, రమేష్ బాబు, వీరరాజు లను ప్రకాశం జిల్లా ఎస్పీ అభినందించి ప్రశంసపత్రాలను అందచేశారు.

## ఆత్మకూరు పట్టణ పరిస్థితిని పరిశీలించి ట్రాఫిక్ పై ఓ నిర్ణయం తీసుకుంటా.. సిఐ జి.గంగాధర్

### నెల్లూరు పాలెం సెంటర్లో ట్రాఫిక్ ప్రక్రియను పరిశీలించిన ఆత్మకూరు సిఐ





**నెల్లూరు, పెన్ పవర్. ఆగస్టు 10**

జి.గంగాధర్, ఎస్సై ముత్యాలరావు మరియు వారి సిబ్బంది.. సాధారణ బదిలీలో భాగంగా ఆత్మకూరు సీఐ గా విధులలో చేరిన గంగాధర్ ఆత్మకూరు పట్టణంలోని అన్ని ప్రాంతాలను పరిశీలిస్తూ పట్టణ ట్రాఫిక్ ప్రక్రియను పరిశీలించే క్రమంలో నెల్లూరు పాలెం వద్ద జాతీయ రహదారిపై వెళ్తున్న వాహనాలను అక్కడ షాపులు ఉన్న తీరును పరిశీలించారు.. ఆత్మకూరు పట్టణంలోని అన్ని ప్రాంతాలను పరిశీలించిన తర్వాత పట్టణ ప్రజలకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేస్తామని ఈ సందర్భంగా సిఐ జి.గంగాధర్ తెలిపారు..

## యూటీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి విశేష స్పందన

### *ఘనంగా యూటీఎఫ్ 50 వసంతాల వేడుకలు -43 మంది యువకుల రక్తదాణం*



**గుడ్లూరు, పెన్ పవర్, ఆగస్టు 10**

యూటీఎఫ్, గుడ్లూరు మండలశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. యువకుల ఉస్తాహంతో వచ్చి రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నారని మండల యూటిఎఫ్ ప్రధాన కార్యదర్శి మక్కెన రమేష్ బాబు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సంఘ పతాకావిష్కరణ కార్యక్రమం శనివారం కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని సంఘ మూల సిద్ధాంతాలలో ఒకటి అయిన సామాజిక స్పృహ లో భాగంగా యూటీఎఫ్ గుడ్లూరు మండల శాఖ మరియు రోటరీ క్లబ్ కావలి వారు సంయుక్తంగా రక్త దాన కార్యక్రమం నిర్వహించడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి-2 ఎం.గోవర్ధన్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఈఓ గుడ్లూరు మండల శాఖ చేపట్టిన ఈ రక్తదాన కార్యక్రమం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ, అభినందనలు తెలియజేశారు. ఈ



కార్యక్రమంలో ఉపాధ్యాయులు మరియు ఔత్సాహిక యువకులు 43 మంది పాల్గొని రక్తదానం చేయడం జరిగిందన్నారు. రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని , వారికి ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో రక్త స్వీకర్తలుగా రెడ్ క్రాస్ కావలి వారు సహకారం అందించడం జరిగిందని వారికి ప్రత్యేక ధన్యవాదాలు యూటిఎఫ్



గుడ్లూరు మండలశాఖ తెలుపుతుందని మండల ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ బాబు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కిలారి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ముప్పరాజ్ కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి పీ.వెంకటేశ్వర్లు, గుడ్లూరు మండలం నుండి ఎం.రమేష్ బాబు, పీ.మనోహర్, యు.జ్యోతి కుమారి, ఎస్.ప్రసన్నకుమారి, ఏ.మాధవి, పీ.శ్రీనివాసులు రెడ్డి, వై.మాల్యాద్రి, ఆర్.సుధాకర్, షేక్.రసూల్ బాషా, కే.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసులు, ఐ.సుబ్బారెడ్డి, పి.మాలకొండయ్య, సిహెచ్.శ్రీనివాసులు, ఎం.ప్రసాద్, లింగసముద్రం నుండి ఎం.సుధాకర్, టి.సుధాకర్, ఎస్.సూర్యనారాయణ, డి.మాధవరావు, కే.ప్రభాకర్ రెడ్డి, ఎన్.నరసింహారావు, పి.భాస్కర్ రావు, టి.సుధాకర్, వి వి పాలెం నుండి జి.సతీష్, ఎం.మాధవ్ రావు, ఎం.హనుమంతరావు, కందుకూరు నుండి ఎస్కే.రహమతుల్లా, కే.కృష్ణారెడ్డి, ఎంవి.మాల్యాద్రి, ఏం.చంద్రశేఖర్ మరియు రోటరీ క్లబ్ కావలి ప్రెసిడెంట్ ఎస్.స్వర్ణలత, సెక్రటరీ సలీం బెగ్, సభ్యులు డాక్టర్ మాధవరెడ్డి, ఎన్.రవికుమార్, కే.హరినారపురెడ్డి, జి.రమేష్ రెడ్డి, ఏ.రమేష్ రెడ్డి, ఎన్.శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన శ్రావణ మాస పూజలు

**భట్టిప్రోలు,పెన్ పవర్ ఆగస్టు 10**

శ్రావణమాసం సందర్భంగా ఆరవ రోజు శనివారం పారాయణ కార్యక్రమం వూటుకూరి వెంకటేశ్వర స్వామి గృహములో భక్తిశ్రద్ధల తో జరిగిందని కార్యక్రమంలో నిర్వాహకురాలు,శుక్ర వారోత్సవ కమిటీ కన్వీనర్ బూర్లే అరుణ కుమారి అన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామాక్షి అమ్మవారి అభిషేకాలు విశేషమైనవని,ఇందులో పసుపు నీళ్లతో అమ్మకి అభిషేకం చేస్తే ఆ నీళ్లు అమ్మ మీద పడిన వెంటనే అమ్మ పక పక నవ్వుతుందట.ఆ దృశ్యాన్ని చూసిన భక్తులు పులకించి పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు వెంకటేశ్వర స్వామి ధర్మపత్ని రమాదేవి, మాటూరు గృహలక్ష్మి, బూర్లె ధనలక్ష్మి, కాళంగి హేమలత, ఊటుకూరు ప్రియాంక, తూనుగుంట్ల కన్యాకుమారి, మద్దుల నళిని, తూనుగుంట్ల శ్రీవాణి మరియు కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

